



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 3 ఆగస్టు 2025 పేజీలు 11


## రాజకీయాలకు అతీతంగా
# ప్రజా సమస్యలపై దృష్టి
### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి ఆలోచిస్తానని,మిగతా సమయాల్లో ప్రజల సమస్యలు,అభివృద్ధిపైనే తన శ్రద్ధ అని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.అమీర్‌పేట డివిజన్‌లోని బల్కంపేట శ్రీ వీర హనుమాన్ వ్యాయామశాలకు దాతల సహకారంతో రూ.10 లక్షల విలువైన పరికరాలను అందజేసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలో తాను వచ్చిన తర్వాతనే అభివృద్ధి జరిగిందన్నారు.అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించామని తెలిపారు.బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసి,భక్తుల సంఖ్య పెరగడానికి కృషి చేశామన్నారు.ఫతే నగర్ ఫ్లై ఓవర్ వరకు ఉన్న ఇరుకైన రహదారిని విస్తరించి,డివైడర్లు,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.గతంలో అమ్మవారి కల్యాణం,రథోత్సవాలను తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం ఈ విషయంలో ఎలా ఉందో ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఆలయం వద్ద చిరు వ్యాపారులకు ఉచితంగా కేటాయించిన షాపుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అద్దెలు వసూలు చేయాలని చూడటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## ఎస్‌టీపీ పైప్ లైన్ సమస్యకు
# శాశ్వత పరిష్కారం
### ఎమ్మెల్యే గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలో దీప్తి శ్రీ నగర్ ,శాంతి నగర్ కాలనీల మధ్యలో ఉన్న ఎస్‌టీపీ లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికి సూపర్ సక్కర్ యంత్రంతో చేపడుతున్న పునరుద్ధరణ పనులను సోమవారం ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, "కాలనీలో మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తున్నామని , ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో సమస్య తలెత్తిందని అన్నారు. వాటిని మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. అవసరమైన చోట మ్యాన్‌హోల్స్ మరమ్మతులు చేసి, ప్రతి మ్యాన్‌హోల్ లో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి సూపర్ సక్కర్ యంత్రాన్ని వినియోగిస్తున్నాం," అని అన్నారు.అయితే సమస్య మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు ప్రతి కాలనీ లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వచ్ఛందంగా
# 'బీఆర్ఎస్'లో చేరిక శుభసూచకం
### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎ స్ పార్టీలో యువత స్వచ్ఛందంగా చేరుతుండటం నిజంగా అభినందనీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వారి మెడలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గులాబీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి

మిగతా 2లో

# అర్హులందరికీ కొత్త కార్డులు మంజూరు




### పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను స్వాగతిస్తామని, అయితే అర్హులందరికీ కొత్త కార్డులను అందించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సీతాఫలమండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో కొత్త రేషన్ కార్డుల జారీని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు 8 వేల మంది కొత్త రేషన్ కార్డులకై దరఖాస్తు చేయగా ప్రస్తుతం 1803 మందికి కొత్త కార్డులు జారీ చేస్తున్నారని, జీవనోపాధికి కారు డ్రైవింగ్ చేసే వారి పేర్లను తొలగించరాదని, అర్హులందరికీ

మిగతా 2లో

# రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై దృష్టి

**మొదటి పేజీ తరువాయి :**అలాగే,తాము ప్రారంభించిన మల్టీ లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణం,ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ పనులను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహాన్ని వెల్లిబుచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తలసాని ప్రకటించారు.యువత వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా దాతలు గౌతమ్,వెంకట రాజ,శ్రీహరి, సుబ్బరాజు,అనంత రెడ్డి,సుభాష్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి తదితరులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యాయామశాల నిర్వాహకులు రాజేశ్వర్, భిక్షపతి, అమీర్ పేట,సనత్ నగర్ డివిజనుల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు,కొలన్ బాల్ రెడ్డి,నాయకుడు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వచ్ఛందంగా 'బీఆర్ఎస్'లో చేరిక శుభసూచకం

**మొదటి పేజీ తరువాయి :**మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం అనేది బీఆర్ఎ స్ పార్టీతోనే సాధ్యమన్నారు. గత ఏడాదిన్నర కాలంగా మల్కా జిగిరి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లకు ఆకర్షితులై యువత బీఆర్ఎస్ పార్టీలో చేరు తుండటం శు భసూచకమన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన టీ.టైం వెంకటే ష్, శ్రీనివాస్ కపూర్, ఎస్.సురేష్, మెకానిక్ కుమార్, సాంబ మాట్లాడుతూ. ..మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంతో తపిస్తున్నారని ఆయన కృషి, పట్టుదల, పని తీరు చూసి తామందరం బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా మన్నారు. తమను పార్టీలో చేర్చుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వారి నాయకత్వంలో తామంతా సమష్టిగా పని చేసి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నిక ల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని మరో మారు భారీ మెజారిటీతో గెలిపిం చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియ ర్ నేత మేకల రాము యాదవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మస్థల శ్రీ మంజునాథ ఆలయ పరిసరాల ప్రాంతాన్ని మహిళలకు రక్షణ ప్రాంతంగా మార్చాలి

### ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకర్ణాటక రాష్ట్రం ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ పరిసర ప్రాంతాన్ని మహిళలకు రక్షణ ప్రాంతంగా మార్చాలని ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ కోరారు. ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ పరిసరాలలో అనేక మంది బాలికలు, మహిళల హత్యలు, ఖననాలు జరిగినట్లు ఆ శవాలను పూడ్చిన పారిశుధ్య కిర్మాకుడి ఫిర్యాదు మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన తవ్వకాలలో వెలువడిన మానవ అవశేషాల ఆధారంగా నిజాలు నిగ్గు తీసి దోషులను కఠినంగా శిక్షించాలని, పుణ్యక్షేత్రమైన ధర్మస్థల, నేత్రావతి నది పరిసరాలలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. ధర్మస్థల ప్రాంతంలో జరిగిన ఘటనను పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం వనస్థలిపురం ఏరియా కమిటి ఆధ్వర్యంలో శ్రీనివాసపురంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సాల్మన్, బాలచంద్ర, జగన్మోహన్ లు మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నియంత్రించడానికి ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని, అనేక రూపాలలో మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత, మౌనిక, అనిత, పారిజాత, మాణిక్యమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# స్నేహ బంధాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్న యారీ జామ్

అమీర్ పేట,మేజర్ న్యూస్:స్నేహ బంధాన్ని కొత్త పుంతలకు చేర్చేందుకు హౌస్ ఆఫ్ మెక్డొవెల్స్ సోడా యారీ జామ్ ఒక సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది.డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్ వరుణ్ కూరిచ్, ట్రైబ్ వైబ్ ఎంటర్టైన్మెంట్ ఫౌండర్ శోభన్ షా ఈ చొరవపై ఆనందం వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ యారీ జామ్ ఒక ప్రైవేట్ విమానంలో 36,000 అడుగుల ఎత్తులో మొట్టమొదటి జామ్ను నిర్వహించి చరిత్ర సృష్టించిందన్నారు.ఇందులో కింగ్,కర్మ వంటి కళాకారులు పాల్గొని స్నేహానికి సంబంధించిన మరపురాని క్షణాలను పంచుకున్నారన్నారు.హౌస్ ఆఫ్ మెక్డొవెల్స్ సోడా ఎల్లప్పుడూ యారీని ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం ద్వారా స్నేహ బంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని వారు తెలిపారు.ముంబై నుండి కోల్కతాకు ప్రైవేట్ విమానంలో జరిగిన ఈ ఎయిర్ జామ్లో సంగీతం,నవ్వులు,కథలతో నిండిన స్నేహం వెల్లివిరిసిందని వెల్లడించారు.ఇప్పుడు కోల్కతాలో ఫాజిల్స్, సనమ్, భార్గవ్ కాలే వంటి



బృందాలు ఈ సిరీస్ను ప్రారంభించనున్నాయని ప్రకటించారు.ఇది కేవలం ఒక కాన్సర్ట్ మాత్రమే కాదని,స్నేహానికి,సంగీతానికి ఒక నివాళి అని,జీవితకాల జ్ఞాపకంగా మారుతుందని తెలిపారు.

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

## వెంగళరావునగర్ కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేక ప్రజలు ఇబ్బందులు : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్న్యూస్ : వెంగళరావు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం శనివారం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ మరియు చీఫ్ అడ్వైజర్ డాక్టర్ పి.వి రవిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యములో వార్డ్ ఆఫీస్‌లోని ఎఇ అవినాషను కలిశారు. వెంగళరావునగర్ కాలనీలోని డ్రగ్ కంట్రోల్ ఆఫీసు సమీపంలోని 65/ఎ ప్రధాన రహదారి డివైడర్ వద్ద మరియు సాయి దర్శిని టిఫిన్ సెంటర్ ఎదురుగా 54/ఎ వెంగళరావు నగర్ చౌరస్తా వెళ్ళే ప్రధాన రహదారిలోని టర్నింగ్ పాయింట్ వద్ద అలాగే వెంగళరావునగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద రోడ్ స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో వేగంగా వచ్చే వాహనాలు కంట్రోల్ కాకపోవడంతో రోడ్డు దాటే వృద్ధులు, మహిళలు, పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారని, సమస్యను దృష్టిలో ఉంటుకొని తక్షణమే స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసి తద్వారా ప్రమాదాలు నివారించాలని ఎ.ఇ అవినాష్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై ట్రాఫిక్ పోలీస్ విభాగంతో చర్చించి స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతామని వారికి ఎ.ఇ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ రిటైర్డ్ జైలర్ ఎమ్.రంగారావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ టి.వరహాలరెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం. సారంగారావు, ట్రెజరర్ హైకోర్ట్ న్యాయవాది లక్ష్మీకాంతరావు, జాయింట్ సెక్రటరీ వాసు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రదీప్ కుమార్, వెంగళరావు నగర్ కాలనీ సీనియర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ కొత్త కార్డులు మంజూరు

**మొదటి పేజీ తరువాయి :** కార్డులు జారీ చేయాలని పద్మారావు గౌడ్ కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గ అర్హులకు కొత్త కార్డులు లభించేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సీతాఫలమండిలో తమ నిరంతర శ్రమ కారణంగా ప్రభుత్వ హై స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలు ఏర్పాటయ్యాయని, రూ. 29.75 కోట్ల ఖర్చుతో కొత్త భవనాల నిర్మాణానికి అనుమతులు సాధించినప్పటికీ, నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచి పోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి సైతం అసెంబ్లీ లో నిధుల మంజూరుకై ప్రకటించారని, కొత్త భవనాల నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీతాఫలమండి ప్రభుత్వ స్కూల్, కాలేజీ భవనాల నిధులు మంజూరు చేయించాలని సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల పక్షాన ఓ వినతి పత్రాన్ని పద్మారావు గౌడ్ అందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన్, అధికారులతో పాటు కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి మలబార్ గోల్డ్‌లో అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనను శనివారం నుంచి ప్రారంభించారు. ప్రత్యేక డిజైన్లతో ప్రతి ఒకరిని ఎంతగానో ఆకట్టుకునే వివిధ రకాల బంగారం, డైమండ్స్ తో చేపట్టిన ఆభరణాలను ప్రదర్శనలో ఉంచారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షాపుకు విచ్చేసిన కస్టమర్ల చేతుల మీదుగా ప్రదర్శనను ప్రారంభించారు. ఈ నెల 10 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

## కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోంది: వీ కే మహేష్

### బీజేపీ ధర్నాకు తరలిన మల్కాజిగిరి నాయకులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : 42 శాతం రిజర్వేషన్లు పేరిట కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నేత వీ కే మహేష్ ముదిరాజ్ విమర్శించారు.శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఆయన, మల్కాజిగిరి చౌరస్తా నుంచి బీజేపీ నాయకులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా వీకే మహేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ చెబు తున్నట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హామీ ఓ నాటకం, బూటకమన్నారు. బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రేవం త్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలలో హామీనిచ్చా రని, తమ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పాలన తరువాత బీసీ రిజర్వేషన్లు పేరిట హడావిడి చేసి, ముస్లింలను బీసీ కేటగిరీలో కలిపి వారికి 10 శాతం రిజర్వేషన్ ప్రకటన చేయడం, దీనికి కేబినెట్ ఆమోదం , చక చకా ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగిందన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, బీసీలకు 32 శాతం మాత్రమే ఇస్తున్నట్టేగా అన్నారు. ఇది బీసీలను మోసం చేయడమేగా అని ప్రశ్నిం చారు. కాంగ్రెస్ పార్టీ అనేక సంవత్సరాలుగా దేశాన్ని ఏలింది. ఒక్క రోజు అయినా ఒక బీసీ వ్యక్తిని ఎందుకు ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కేబినెట్లో 42 శాతం బీసీలకు ఎందుకు ప్రాతి నిధ్యం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నం త వరకు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కాలేడు. అది బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఆడుతున్న 42 శాతం బీసీల రిజర్వేషన్లు నాటకం చూస్తుంటే భవిష్యత్ లో కూడా తెలంగాణ రాష్ట్రంలో బీసీ నేత కాంగ్రెస్ పాల నలో సీఎం అవుతారన్న నమ్మకం లేకుండా పోయిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికా రి జీడి బాలచందర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్,మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, ధనుంజయ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుంది : కార్పొరేటర్ శ్రవణ్

## ▶▶ బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను ఎందుకు కలిపారు...?

## ▶▶ బీసీని ముఖ్యమంత్రి చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీసీ రిజర్వే షన్లు 42 శాతం అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వా నికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మల్కాజిగిరి నుంచి ఆయన పార్టీ నాయకులతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ బీసీలను మోసం చేసేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎన్నికలు పెట్టకుండా తప్పించుకునేం దుకే కాంగ్రెస్ పార్టీ కపట నాటకాలు ఆడుతోం దని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42% బీసీలకు టికెట్లు ఇవ్వ డానికి అడ్డం ఏముందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి దీనిలోనే 10 శాతం ముస్లింలను ఎందుకు కలిపారని, అప్పుడు బీసీలకు ఇచ్చేది 32 శాతం మాత్ర మేనని అన్నారు. కాంగ్రెస్ లో ఒక్క బీసీ అయినా ప్రధాన మంత్రి అయ్యారా అని ప్రశ్నించారు. బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించిన పార్టీ బీజేపీ అని తెలిపారు. విశ్వ కర్మ యోజనతో కొట్లాది బీసీలకు ఉపాధి కల్పించింది బీజేపీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు దమ్ముంటే తెలంగాణ రాష్ట్రంలో బీసీని తక్షణమే ముఖ్యమంత్రిని చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు నందుయాదవ్, మురళి గౌడ్, బాబాన్ సింగ్, ఏ. కే.సింగ్, రవి, జోగు వెంకటేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ (జీవీబీఎల్) ఆవిర్భావం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వైశ్య వ్యాపారవేత్తలను ప్రపంచ స్థాయిలో అనుసంధానించి, వారి అభివృద్ధికి సరికొత్త వేదికను అందించాలనే లక్ష్యంతో గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ (జివిబిఎల్) సంస్థను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ లోగో, అధికారిక వెబ్‌సైట్ %ఱఱఱ.+ఎదీఱఅవ్‌షఱశీతీ.ఎశీఎ% ను ఆవిష్కరించారు.సంస్థ వ్యవస్థాపకులు మరియు సీఈవో రాజశేఖర్ మంచి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, 60 మంది సభ్యులతో ప్రణవ హైదరాబాద్ చాప్టర్‌ను ప్రారంభించారు. 2025–26 సంవత్సరానికిగాను సంస్థను నడిపించే టైటాన్ కౌన్సిల్ను ప్రకటించారు. అధ్యక్షుడిగా ప్రసాద్ జిల్లా, కార్యదర్శిగా రవి కొండూరి, ఖజానాదారుగా తరుణ్ చింత బాధ్యతలు చేపట్టారు. అంతేగాక, కాక్కిరేని భారత్ కుమార్ గారిని అంతర్జాతీయ విస్తరణ కోసం వైస్ ప్రెసిడెంట్ %-% ఇంటర్నేషనల్ గ్రోత్ గా నియమించడం జరిగింది.మొత్తం 7 కొత్త చాప్టర్ల పి ఎస్ టి (ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్) నాయకత్వ బృందాలను ప్రకటించారు. ఈ సందర్భంగా జివిబిఎల్ నారి అనే మహిళలకు ప్రత్యేక అధ్యాయాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇది మహిళా వ్యాపారవేత్తలకు శిక్షణ, మెంటారింగ్ మరియు నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించనుంది. జివిబిఎల్




లక్ష్యం ౧ ప్రతి వైశ్య వ్యాపారవేత్తను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం. రానున్న ఏడాదిలో తెలంగాణలో 8 చాప్టర్లు, అమెరికా డల్లాస్‌లో 3 అంతర్జాతీయ చాప్టర్లతో విస్తరించాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నది.ఈ నెట్‌వర్క్‌లో సభ్యత్వం కావాలనుకునే వ్యాపారవేత్తలు, నిపుణులు www.GVBLnetwork.com ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## బాలానగర్ సీఐ చొరవతో చదువుల ఒత్తిడితో పాఠశాల నుంచి పారిపోయిన బాలికకు కౌన్సెలింగ్ : సీఐ నర్సింహా రాజు




బాలానగర్ మేజర్ న్యూస్ :చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన ఓ 12 ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహా రాజు రక్షించి ఆమె తల్లికి అప్పగించారు. సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పరిధిలో ఈ సంఘటన శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం చింతల్ చెరుకుపల్లి కాలనీకి చెందిన శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చంద్రిక (12), లిటిల్ స్కాలర్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతోంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు పనులకు వెళ్లిన సమయంలో చంద్రిక స్కూల్‌కు బయలుదేరింది. ఈ నేపథ్యంలో సరిగా మార్కులు రావడం లేదని ఉపాధ్యాయులు మందలించడంతో మనస్తాపం చెందిన బాలిక, స్కూల్‌కు వెళ్లకుండా ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లింది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న సీఐ నర్సింహా రాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తూ వెళ్తున్న బాలికను గమనించి ఆపారు. విషయం తెలుసుకున్న సీఐ నరసింహారాజు ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాలిక తల్లి నాగలక్ష్మిని పిలిపించి బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లికి అప్పగించారు. సీఐ నర్సింహా రాజు సమయస్ఫూర్తితో వ్యవహరించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# పర్యావరణశాస్త్రంలో డాక్టర్ అర్షద్ హుస్సేన్ మాలిక్‌కు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, లైఫ్ సైన్సెస్ విభాగం పరిశోధక విద్యార్థి అర్షద్ హుస్సేన్ మాలిక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తీవ్రమైన తుఫాను ఉప్పెన ప్రాంతంలో సహజ ప్రమాదాలకు తీరప్రాంత దుర్బలత్వాన్ని అంచనా వేయడం, రిమోట్ సెన్సింగ్,భౌగోళిక సమాచార వ్యవస్థ (జీఐఎస్) అనువర్తనాలను ఉపయోగించడం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లైఫ్ సైన్సెస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంధి ఉమాదేవి శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంత్ నాగ్ కు చెందిన డాక్టర్ అర్షద్ తన పరిశోధన ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని పర్యావరణ ప్రమాద నిర్వహణ, స్థిరత్వానికి గణనీయమైన కృషి చేశారన్నారు. తీర ప్రాంత ప్రమాద తగ్గింపు, నిర్వహణ కోసం విలువైన నిర్ణయ-మద్దతు సాధనాన్ని అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ అధ్యయనం దుర్బల తీర ప్రాంత నివాసాలను గుర్తించి భూ వినియోగ ప్రణాళిక, విపత్తు సంసిద్ధత, కమ్యూనిటీ స్థితిస్థాపక వ్యూహాలకు అంతర్దృష్టులను అందించిందన్నారు.
ఈ పరిశోధన కృష్ణా నది వెంబడి నదీ కోత, వృద్ధిని అధ్యయనం చేయడానికి అధునాతన జియోఇన్ఫర్మేటిక్స్ పద్ధతులను కూడా ఉపయోగించి, బాపట్ల, ఉమ్మడి కృష్ణా జిల్లాలో వరదలు, సారవంతమైన భూమిని కోల్పోయే ప్రమాదాలను కలిగించే జల మార్గ నమూనాలలో గణనీయమైన మార్పులను సూచించినట్టు తెలిపారు. అదనంగా,భూగర్భ జలం లభించే మండలాలను మ్యాప్ చేశారని, స్థిరమైన నీటి వనరుల నిర్వహణ కోసం కార్యాచరణ డేటాను అందించినట్టు వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారత్‌లో మొదటిసారి అట్లీస్ వీసా సేల్ ప్రారంభం

atlys ONE WAY OUT SALE AUG 4TH-5TH

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ ప్రయాణికుల కోసం అట్లీస్ ప్రత్యేక వీసా సేల్ ప్రారంభించింది. ప్రముఖ దేశాల వీసాలకు కేవలం రూ.1 తోనే దరఖాస్తు చేసుకోవచ్చు. 'అట్లీస్ వన్ వే అవుట్' పేరుతో ఆగస్టు 4, 5వ తేదీల్లో అట్లీస్ అధికార వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా అట్లీస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహక్ నహ్తా మాట్లాడుతూ ఈ రెండు రోజుల సేల్‌లో భారతీయులు యుఏఈ, యూకే, వియత్నాం, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, ఈజిప్ట్, హాంకాంగ్ తదితర దేశాలకు కేవలం రూ.ఒక్క రూపాయితో వీసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. యునైటెడ్ స్టేట్స్ లాంటి కొన్ని దేశాలకు అవసరమైన ఇన్‌పర్సన్ అపాయింట్‌మెంట్ బుకింగ్‌లు కూడా రూపాయికే లభించనున్నాయని పేర్కొన్నారు. యూరోపియన్ కమిషన్, కాండే నాస్ట్ ట్రావెలర్ నివేదిక ప్రకారం.. భారతీయులు 2024లో రూ. 664 కోట్లకు పైగా నాన్-రిఫండబుల్ వీసా ఫీజుల రూపంలో కోల్పోయారన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా అట్లీస్ ఈ ప్రత్యేకమైన వీసా సేల్ ప్రారంభించిందన్నారు. అతి తక్కువ ధరకు వీసాలు పొందే అవకాశం ఈ సేల్ ద్వారా కలుగుతోందన్నారు. గత 60 రోజుల వ్యవధిలో అట్లీస్ వేదికపై వివిధ దేశాల కోసం సెర్చ్‌లో స్పష్టమైన వృద్ధి కనిపించిందన్నారు. వియత్నాం, ఇండోనేసియా, జార్జియా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వంటి గమ్యస్థానాలపై గణనీయంగా పెరిగిందన్నారు. గత కాలంతో పోలిస్తే ఈ వృద్ధి 18 నుంచి 44 శాతం వరకు ఉందన్నారు. ఈ వృద్ధికి ప్రధానంగా టైర్ 1, టైర్ 2 నగరాల వినియోగదారులే కారణమన్నారు. ముఖ్యంగా జెన్ జెడ్, అంతకుముందు తరంలో ఈ ఉత్సాహం అధికంగా కనిపిస్తుందన్నారు. మొదటిసారి విదేశీ ప్రయాణానికి సిద్ధమవుతున్న వ్యక్తులే అధికమన్నారు. అంతర్జాతీయ పర్యటనలపై పెరుగుతున్న ఆసక్తి, ఆత్మవిశ్వాసానికి ఇది ప్రతీక అన్నారు. భారతీయ ప్రయాణికుల్లో ఎక్కువగా ప్రజాదరణ పొందిన దేశాలు యూఏఈ, యూకే కావడంతో ఆ వీసాలపై అత్యధిక డిమాండ్ ఉందన్నారు. ఈ ఒక్క రూపాయి వీసా సేల్ ద్వారా మరింత మంది ప్రయాణికులను కొత్త దేశాలను పర్యటించాలన్న ఉత్సాహాన్ని కలగ చేయడం మా లక్ష్యమన్నారు. వీసా ఖర్చుల వల్ల ఎవరూ వెనుకంజ వేయకూడదన్నారు.

## నెక్సస్ సెలెక్ట్ మాల్స్‌లో షాపింగ్ చేయండి

**- విలువైన బహుమతులు గెలుచుకోండి..**

హైదరాబాద్, మేజర్ న్యూస్: నెక్సస్ సెలెక్ట్ మాల్స్ 'టెక్‌స్టినేషన్' పేరుతో మూడో ఏడాది కూడా మీ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమం ఆగస్ట్ 31వ తేదీ వరకు లైవ్ లో ఉండనుంది. ఈ ఈవెంట్‌లో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న నెక్సస్ మాల్స్ లో ప్రముఖ ఎలక్ట్రానిక్ బ్రాండ్ల నుంచి పర్సనల్, హోమ్ టెక్కు సంబంధించిన అత్యాధునిక గాడ్జెట్లు, అప్లయన్సులు ప్రదర్శించబడుతున్నాయి. ఇమాజిన్ యాపిల్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ డిజిటల్, శామ్‌సంగ్, బోస్, ఆడియో %ఛ% ఏఎంప్లీ, బియాండ్ తదితర బ్రాండ్ల కొత్త ఉత్పత్తులను పరిశీలించవచ్చు, కొనుగోలు చేయవచ్చు. షాప్ %ఛ% విన్ కాంపెయిన్‌లో భాగంగా ప్రతి కొనుగోలు పైనా వినియోగదారులు బహుమతులు గెలుచుకునే అవకాశం కూడా ఉంది.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 2) : ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు భోజనం చేశారు. ప్రిన్సిపల్, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల డివిజన్ ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు శిథిలావస్థలో ఉన్న వాటిని వెంటనే కూల్చివేసి నూతన బిల్డింగ్‌లో నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని చెప్పారు. వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXIst ADDL. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. NO. 2986 OF 2025
BETWEEN:
Sri. M.G.A.D. Arun Kumar& Anr. ...Plaintiffs
AND
The Tehsildar, Khairtabad& Anr. ...Defendants
To,
All Concerned ...Defendant No. 2
Whereas the Plaintiffs, Sri. M.G.A.D. Arun Kumar and Smt. Mudimala Mary Margarat have filed the above suit to be declared as the Legal Heirs of Late Sri. Vijay Prakash M. G. and the Hon'ble Court has issued Summons to you and posted the matter to 25-08-2025 for your appearance.
If you have any objections to the claim of the Plaintiff, you are hereby directed to appear in the aforementioned matter at 10:30AM on 25-08-2025 either in person or through Counsel, failing which the matter will be decided on merits in your absence, as per law.
-BY ORDER OF THE COURT-
K. MOHAN
G. RAM BABU
M. VIJAYA KRISHNA
NITISH KAROOR
Flat No. 14, Ist Floor, Madhukunj Apartments
Opp. City Civil Court, S.P. Road, Secunderabad-03

# కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో నూతన పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి కోర్టు కాంప్లెక్స్లో నూతనంగా పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ డిస్టిక్ సీజన్ జడ్జి ఎం వెంకటేశ్వరరావు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు కాంప్లెక్స్ ఆవరణలో పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి కాలనీ పరిసర ప్రాంత వాసులు పోస్టల్ సౌకర్యాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి ఓ, బార్ అసోసియేషన్ సభ్యులు సాగర్, దానప్ప, సికింద్రాబాద్ డివిజన్ పోస్ట్ ఆఫీస్ సీనియర్ సూపర్డెంట్ సుబ్రహ్మణ్యం, కూకట్ పల్లి డిస్టిక్ ఎంఎం ప్రెసిడెంట్ పిజి రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుభాష్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్స్ ఇన్స్పెక్టర్ నరసింహులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రణీత్ ప్రణవ్ బరితెగింపు

- ఉస్మాన్ కుంట ఆక్రమణ
- ఎఫ్టీఎల్, బఫర్, నాలాల కబ్జా
- ప్రభుత్వ భూమిలో అప్రోచ్ రోడ్డు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ హెచ్ఎండిఏ













కుత్బుల్లాపూర్, ఆగస్టు 2: మేజర్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గాగిల్లపూర్ లో ప్రణీత్ ప్రణవ్ నిర్మాణ సంస్థ రెచ్చిపోతుంది. గాగిల్లాపూర్ లోని ఉస్మాన్ కుంటను దాదాపు ఖతం పట్టించింది. అభివృద్ధి పేరిట కుంట ను ఆక్రమించింది. సర్వే నెంబర్ 201,202,203, 204,205, 206,207,208,212%జూ%, గాగిల్లాపూర్ గ్రామం, దుండిగల్ మండల్లో (%జూతీశీష చీశీ 2975/వీజుణ/గా+/ఎవీణూ%/2021) హెచ్ఎండిఏ అనుమతులతో 70 ఎకరాల్లో 800 విల్లాస్ నిర్మాణ పనులు చేపట్టింది. అయితే నిర్మాణ క్రమంలో ఉస్మాన్ కుంట ను చేరబట్టింది. ఏకంగా కుంట ఎట్టిఎల్, బఫర్, నాలా లను దాదాపు ఆక్రమించింది. అంతటితో ఆగకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏకంగా వెంచర్ లోకి అప్రోచ్ రోడ్డు వేసేసింది.

**మ్యాన్వల్‌తో కుట్ర షురూ..** గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ గా పనిచేసిన ఓ యువ రాజకీయ నేత ద్వారా ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ హెచ్ ఎం డీ ఏ లో ఫైల్ ను మూవ్ చేసి మ్యాన్ వల్ గా నిర్మాణ అనుమతి పొందింది. ఇలా నిర్మాణ అనుమతులు పొందిన తర్వాత కుట్రను బయటకు తీసి ఉస్మాన్ కుంట ను మెల్లమేల్లగా ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ ఆక్రమిస్తుంది. ఇలా ప్రస్తుతం దాదాపు 6- 33 ఎకరాలు కబ్జా చేసేసింది. **ఉస్మాన్ కుంట ఉనికి కే ప్రమాదం ..** ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ ఉస్మాన్ కుంట ను హెచ్ ఎం డి ఏ ద్వారా దత్తత పేరుతో అభివృద్ధి చేయమని నమ్మబలికింది. ఈ మేరకు ప్రత్యేకంగా అనుమతి పొందింది. ఇక అనుమతులు రాగానే గడిచిన రెండు, మూడేళ్లలో ఉస్మాన్ కుంట రూపురేఖలను పూర్తిగా మార్చివేసింది. ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్ ను 7 మీటర్స్ లోనికి చొచ్చుకొచ్చి టిప్పర్లతో రాత్రికి రాత్రి పూడ్చివేత కార్యక్రమం చేపట్టింది. ఫలితంగా ఉస్మాన్ కుంట కుంచించుకుపోయింది. ఇక బఫర్ లోకి సైతం చొచ్చుకొచ్చి 8 విల్లాలను నిర్మిస్తుంది. ఇక ఉస్మాన్ కుంట లోనికి వచ్చే నాళాలను ఇష్టారాజ్యంగా తనకు అనుకూలంగా ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ మార్చేసుకుంది. ప్రస్తుతం ఉస్మాన్ కుంట పూర్తిగా మారిపోయింది.

**20 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం ఆక్రమణ:** ప్రభుత్వ సర్వేనెంబర్ 214 నందు ప్రభుత్వ స్థలం ప్రణీత్ ప్రణవ్ ఎంట్రన్స్ వైపు నుంచి చెరువు నాల దాకా దాదాపు రెండు ఎకరాలు ఆక్రమించుకున్నట్టు క్లియర్గా రెవెన్యూ స్కెచ్ ప్లాన్ లోకనిపిస్తుంది. ఆక్రమించుకున్న స్థలం నుంచి ప్రాజెక్టులోకి అప్రోచ్ రోడ్డు గా వేసుకున్నారు దీని విలువ సుమారు ఇరవై కోట్లు ఉంటుంది. ప్రభుత్వ ఆ స్థలాన్ని ఆక్రమించుకొని వెంచర్ నిర్మాణానికి రోడ్డుగా వాడుకుంటున్నారు.

**ప్రణీత్, ప్రణవ్ పై చర్యలు తీసుకోవాలి: బీజేపీ డిమాండ్ ...**

ఉస్మాన్ కుంట ను కబ్జా చేసిన ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని దుండిగల్ తహసిల్దార్ మతీన్ కు బీజేపీ లిఖిత పూర్వక పిర్యాదు చేసింది. ఈ మేరకు కుత్బుల్లాపూర్ బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూ దత్తత పేరుతో ఉస్మాన్ కుంటను కబళించిన ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ దాదాపు కుంటను చెరువు ఎఫ్టిఎల్ 7 మీటర్స్ పూడ్చివేసిందన్నారు.. ఇక బఫర్ జోన్ లో 8 విల్లాల నిర్మించిదని, రెండు నాళాలను తమకు అనుకూలంగా మల్చుకుందని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ ఇష్టారా జ్యంగా అప్రోచ్ రోడ్డు వేసుకుందన్నారు. ఇదంతా తెలిసినా కూడా రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండీఏ అధికారులు ప్రణీత్, ప్రణవ్ డెవలపర్స్ పై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రణీత్ ప్రణవ్ డెవలపర్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబరీ ఆంజనే యులు, శ్రీనివాస్, అరుణ్ రావు, చందు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబిసి ధర్నా ప్రోగ్రామ్‌లో పాల్గొన్న వనస్థలిపురం బిజెపి శ్రేణులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసిలకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం చేపట్టిన ఛలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమానికి వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు కాటం క్రాంతిగౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం నుండి బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నీళ్ల అంజన్‌కుమార్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు చిట్టిప్రోలు రవికుమార్, ఓబిసి నాయకులు ఆరుణ్‌జోగి, సందీప్, వెంకటేష్, కైలాష్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు చల్ల గీతారెడ్డి, చీల రోజ, మాధవి, పార్వతి, రక్షిత్‌రెడ్డి, అనిల్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్‌బి కాలనీలో సీనియర్ సిటిజన్స్ రజతోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ మూడవ ఫేస్ లోని సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం వారి రజదోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి సన్మానించి మెమొంటోను అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి, కార్యదర్శి జి.పి కోటేశ్వరరావు, క్రీడా శాఖ కార్యదర్శి సి.సదా శివ రెడ్డి, కోశాధికారి వెంకటయ్య, సభ్యులు నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ లోనీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో చైర్మన్ శివపురం రామయోగి గుప్తా ఆధ్వర్యంలో శ్రావణ శనివారం సందర్భంగా అమ్మవారికి మహిళలు సామూహిక లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు వివిధ రకాల పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

## ట్రాన్స్‌ఫర్ అయిన ఆఫీసర్లు, సిబ్బందికి సన్మానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల వివిధ ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ అయిన పోలీసు అధికారులు, సిబ్బంది అయిన శేఖర్, సతీష్, లక్ష్మణరావు, ప్రసాద్, రవి, స్వర్ణను సన్మానించారు. హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సంతోష్, ఆధ్వర్యంలో వారికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎస్ఐలు గంటపాక నరసింహ, వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, అరుణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యనగర్‌లో శ్రావణ మాస ఎగ్జిబిషన్

### పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బి.డి రెడ్డి గార్డెన్స్‌లో ఎస్ 3 ఈవెంట్స్ వారు ఏర్పాటు చేసిన శ్రావణ మాస ఎగ్జిబిషన్ సేల్ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ సభ్యులు సబితారెడ్డి, శ్రీ లత, స్వప్న, మహిళా నాయకు రాలు పద్మరెడ్డి, కవితరెడ్డి, గీతారెడ్డి, బిజెవైఎం బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షులు సురేష్‌కుమార్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని చెరువు స్థలాల పరిరక్షణ, అభివృద్ధికి తగిన చర్యలు తీసుకో వాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికా రులకు సూచించారు. శనివారం తన కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మె ల్యే మాట్లాడుతూ, మల్కాజిగిరి బండ చెరువులోకి మురుగు నీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిసర కాలనీల నుండి బండచెరువులోకి మురుగునీరు ప్రవాహం చేరుతుండటంతో భరించ లేని దుర్వాసనతో పాటు దోమలకు నిలయంగా మారిందన్నారు. ఇది ప్రజారోగ్యానికి ప్రమాదకరం గా మారుతుందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. అలైన్మెంట్ పైపులైన్ కోసం అవసరమైన భూభాగం స్థానిక భూయజమా నుల నుంచి స్వాధీనం కావడంతో, వారి అంగీకారం తీసుకోవడా నికి చర్యలు జరిపి త్వరితగతిన ఈ పనులు ప్రారంభించాలని ఆయన సూచించారు. సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించా రు. అదే విధంగా అల్వాల్ చిన్నరాయిని చెరువు వద్ద అలుగు వంతెన (బ్రిడ్జ్) నిర్మించాలనే స్థానికుల డిమాండ్‌ను పరిగణన లోకి తీసుకుని, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచిం చారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ డీఈ శుక్లజ్, ఏఈ శ్రీధర్, మణికంఠ, భూయజమానురాలు ప్రతిభ, కృష్ణకు మార్, అల్వాల్ వాసులు లక్ష్మణరావు, పెద్ది రమేష్, సురేందర్ రెడ్డి, నాగరాజు, పీబీ చారి తదితరులు పాల్గొన్నారు

లబ్ధిదారులకు ఎల్ ఓసీ పత్రాలు అందజేత...

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారు లకు మంజూరైన (ఎల్ ఓసీ) చెక్కులను శనివారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఇందులో మౌలాలి డివిజన్ కు చెందిన ఫెరోజ్ రూ 36,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కి చెందిన ఆసియా సుల్తానా కు రూ 1,50,000, గౌతంనగర్ డివిజన్ కి చెందిన శేఖర్ రాజు రూ 50,000 మంజూరై నాయి. ఈ కార్యక్ర మంలో గౌతంనగర్ డివిజ న్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మాజీ కార్పొరేటర్ మురుగేష్, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు మేకల రామయాదవ్, అమీనుద్దీన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, గౌలీకర్ దినేష్ కుమార్ రాజశేఖర్, నవాబ్, రాజు, కాశీ నాథ్ యాదవ్, జంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో కూకట్ పల్లి నియోజకవర్గ శ్రీహేమదుర్గా భవన్ లో గల కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా ప్రజలకు చేరుతుందని అలాంటి మీడియాను ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాయిస్ ను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కమిటీ సభ్యులు నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. త్వరలోనే నియోజకవర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామన్నారు.

# గుడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

### .: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దారుణమైన పరిస్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్డిగా పాలనా కొనసాగిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ఆప్ తెలంగాణ రాష్ట్ర బాధ్యులు ప్రియాంక కక్కర్ ఆరోపించారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర డాక్టర్ దిడ్డి సుధాకర్ తోకలిసి ఆమె మాట్లాడుతూ గత 75 సంవత్సరాలలో భారత దేశాన్ని పాలించిన కాంగ్రెస్, ప్రస్తుతం పాలిస్తున్న బీజేపీ లు ప్రజలను లూటీ చేసి తమ

పిల్లలకు మంచి చదువుకోసం విదేశాలకు పంపిస్తున్నారని, ఈ దేశంలో సామాన్య ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలే దిక్కు అని, ఈ పాఠశాలలు అత్యంత దారుణమైన పరిస్థితులలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణాలో ఇంకా ప్రభుత్వ బడులు దయనీయమైన పరిస్థితులలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్య సంస్థలు ఫీజుల పేరుతో లక్షల్లో దోపిడీ చేస్తున్నారని, దింతో పేద ప్రజలతోపాటు మధ్యతరగతి ప్రజలు కూడా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ దొందుదొందే అని, కేంద్రంలో బీజేపీ కొనసాగిస్తున్న దోపిడీ విధానాలనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణాలో ఏ ప్రభుత్వ పాఠశాలలు చుసిన కనీస మౌలిక సౌకర్యాలు లేవని, ఒక గదిలో నాలుగు క్లాసులు బోధించడం, ఉపాధ్యాయుల కొరత, టాయిలెట్లు లేకపోవడం, విరిగిన బ్లాక్ బోర్డులు, ముళ్ళతో కూడిన చెక్క డెస్కులు, సీటు్లు, సిమెంట్ లేని గోడలు లేదా చెట్టు కింద చదువులు, స్కూళ్ల ముందు గుంతలు వంటి దారుణమైన సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని ఆమె విమర్శించారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని రోజు వార్త పత్రికల్లో ప్రచురమౌతున్నాయని, గత నెలలో కలుషిత ఆహారం తిని ఒక విద్యార్థిని మరణించిందని గుర్తు చేసారు. నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు విద్యా సంస్కరణలతో ఢిల్లీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన మెరుగుదలలు కనిపించాయని, ప్రభుత్వ పాఠశాల ఫలితాలు ప్రైవేట్ పాఠశాలలను అధిగమించాయని గుర్తు చేసారు. ప్రజలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి మంచి విద్య ఒక్కటే మార్గం అని, తెలంగాణాలో నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యా సంస్కరణలు అమలు చేయదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరవింద్ కేజ్రీవాల్ దగ్గర ట్యూషన్ తీసుకోవాలని, అందుకు అపాయింట్మెంట్ ఇప్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రియాంక కక్కర్ తెలిపారు.

## తల్లిపాలు ఆహారం మాత్రమే కాదు.. ఇది ఒక పోషక పదార్థం

- ప్రకృతి ప్రసాదించిన మొదటి సూపర్‌ఫుడ్ 'తల్లి పాలు'
- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ స్వాతి గోగినేని
- ఆగస్టు 1 నుంచి 7 వరకు 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'



**Dr. Swathi Gogineni**
Consultant - Obstetrics & Gynecology,
Infertility Specialist & Laparoscopic Surgeon,
Apollo Cradle and Children's Hospital,
Jubilee Hills, Hyderabad.

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తల్లిపాలు ఆహారం మాత్రమే కాదని, ఇది ఒక పోషక పదార్థం అని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) వంధ్యత్వ నిపుణులు, లాపరోస్కోపిక్ సర్జన్, కన్సల్టెంట్ – ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ స్వాతి గోగినేని తెలిపారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'ను పురస్కరించుకొని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శిశువు అవస రాలకు అనుగుణంగా సజీవమైన పోషక పదార్థాలు కలవన్నారు. ఇందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, యాం టీబాడీలు సమతుల్యతతో ఉంటాయన్నారు. ఇవి శిశువు ఎదుగుదలకు తోడ్పడ తాయన్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు సహాయ పడతా యన్నారు. 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'ను వరల్డ్ అలయన్స్ ఫర్ బ్రెస్ట్‌ఫీడింగ్ యాక్షన్ నిర్వహిస్తున్నాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. బ్రెస్ట్‌ఫీడింగ్ వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదని, ఇది ఒక ప్రజారోగ్య కర్తవ్యం కూడా అన్నారు. ప్రసవం తర్వాత మొదటగా ఉత్పత్తి అయ్యే పాలను 'కొలస్ట్రమ్' అంటారన్నారు. ఇది 'లిక్విడ్ గోల్డ్' అని పిలవబడుతుందన్నారు. ఎందుకంటే, అధికంగా యాంటీబాడీలు, పోషకాలు ఉంటాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. శిశువు పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశు మరణాల రేటును తగ్గించవచ్చన్నారు. న్యుమోనియా, డయేరియా, భవిష్యత్తులో వచ్చే స్థూలకాయం (ఒబెసిటీ) వంటి అనారోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పించవచ్చన్నారు. ఆరు నెలల తర్వాత కూడా పోషకాహారంతో తల్లిపాలును కొనసాగిస్తే శిశువు బలంగా పెరగడంలో సహాయపడుతుందని తెలిపారు. తల్లిపాలలో ఉండే యాంటీబాడీలు శిశువును వైరస్‌లు, బ్యాక్టీరియా లాంటి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయన్నారు. ఈ పాలలో ఉండే కొవ్వు శిశువుల మేధా వికాసం, చూపును వృద్ధి చేస్తాయన్నారు. ఆకస్మిక శిశు మరణాలు తగ్గుతున్నాయని పరిశోధనలో వెల్లడైందన్నారు . తల్లి పాలు ఇచ్చే ప్రక్రియ తల్లీ బిడ్డల మధ్య చర్మ స్పర్శను పెంపొందిస్తుందన్నారు. ఇది భావోద్వేగ బంధాన్ని బలపరుస్తుందని తెలిపారు. తల్లిపాలు ఇచ్చే ప్రక్రియ గర్భాశయం మునుపటి పరిమాణానికి త్వరగా చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు. పాలు ఇవ్వడం ద్వారా అదనపు కేలరీలు ఖర్చవుతాయన్నారు.

## హైదరాబాద్‌లో తొలి ఎఫ్.ఎల్. జాబ్ ఫెయిర్ ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ప్రముఖ మహిళల వ్యాపార సంస్థ ఫిక్కీ మహిళా.ఎఫ్.ఎల్. వో తన తొలి జాతీయ స్థాయి జాబ్ ఫెయిర్‌ను శనివారం సికింద్రాబాద్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో నిర్వహించింది. ఈ వేడుకను హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి, ఐ. ఏ .ఎస్ మరియు ఎఫ్.ఎల్. వో మాజీ జాతీయ అధ్యక్షురాలు పింకీ రెడ్డి ప్రారంభించారు.ఈ జాబ్ ఫెయిర్‌లో హెచ్.డి. ఎఫ్.సి. బ్యాంక్, పే . టి.ఎం., జస్ట్ డేల్, గ్రున్యువల్ , క్రీమ్ స్టోన్, డాక్టర్ రావ్ ఈ.ఎం.టి తదితర 35 కంపెనీలు పాల్గొన్నాయి. 1,200 మంది యువత ఉపాధి అవకాశాల కోసం హాజరయ్యారు. సేల్స్, డిజిటల్ మార్కెటింగ్, అకౌంట్స్, అడ్మిన్ విభాగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి.ఈ సందర్భంగా హరి చందన మాట్లాడుతూ, "ఉద్యోగదారులు%-%ఉద్యోగార్థుల మధ్య గ్యాప్ తగ్గించేందుకు ఇది సమయోచిత ప్రయత్నం" అన్నారు. ఎఫ్ .ఎల్. ఓ ఛైర్‌ప్రసన్ ప్రతిభా కుందా మాట్లాడుతూ, "ఇది మొదటి విడత మాత్రమే, దేశవ్యాప్తంగా విస్తరిస్తాం" అన్నారు. డి . ఈ.ఈ.టి డైరెక్టర్ జె. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు 90,000 మంది ఉద్యోగార్థులు డి.ఈ.ఈ.టి లో నమోదు కాగా, 10,000 ఖాళీలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్

## క్షేత్రస్థాయిలో పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అధికారులు






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ప్రత్యేక మాన్‌సూన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శనివారం శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతలలో ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్, జిహెచ్ఎంసీ వివిధ శాఖల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలన చేశారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్లు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లోని చెత్తను, మురుగు కాలువలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిహెచ్ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఆకాతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగ వెంటనే సంబంధిత అధికారులకు ఎటువంటి సమస్య తలెత్తకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవ్ లో భాగంగా స్థానిక ప్రజలకు అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలని కార్పొరేటర్ సూచించారు.ప్రజలందరూ పరిశుభ్రత బృందాలకు సహకరించాలని, పబ్లిక్ ప్రదేశాల్లో వ్యర్థాలను వేయవద్దని, పరిశుభ్రమైన వాతావరణం వ్యాధులను వ్యాప్తిని అరికట్టేందుకు, ప్రజారోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని స్థానికప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకట్ రమణ, జిహెచ్ఎంసీ కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, ఏంటమలజీ ఏఈ తనూజ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళవెంకటేశ్వర్లు, పురం విష్ణువర్ధన్ రెడ్డి, సౌజన్య, సారయ్య గౌడ్, శానిటేషన్ స్టాఫ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాలానుగుణంగా వైద్యరంగంలో మార్పులు

- అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి,
- అపోలో హాస్పిటల్లో అంతర్జాతీయ 360లీ ఈ. ఎన్. టి స్కల్ బేస్ కాన్ఫరెన్స్ సదస్సు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశవ్యాప్తంగా కాలనుగుణంగా వస్తున్న ఆరోగ్య సమస్యలు,సవాళ్లకు అనుగుణంగా వైద్యరంగంలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి అన్నారు. ఈ.ఎన్.టి విభాగాధిపతి డా. ఈ.సి.వినయ్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 360లీ ఈ. ఎన్. టి, స్కల్ బేస్ కాన్ఫరెన్స్ ను శనివారం అపోలో ఆసుపత్రిలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యవృత్తిలో విజ్ఞానం పంచు కునేందుకు, ప్రపంచ వ్యాప్తంగా వైద్యరంగంలో వస్తున్న ఆధునికసాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకునేందుకు ఈ సదస్సులు దోహదం చేస్తాయన్నారు. దేశంలోని మొట్టమొదటి ఆధారిత స్కల్ బేస్ క్యాడావర్ కోర్స్ నిర్వహించడం ఇది శస్త్రచికిత్సా శిక్షణలో ఓ మైలురాయిగా నిలిచిందని ఆమె తెలిపారు. ఈ. ఎన్. టి రంగానికే ప్రత్యేకంగా,అత్యంత సాంకేతికత తో కూడిన అకడమిక్ ప్లాట్‌ఫామ్ అని స్కల్ బేస్ శస్త్రచికిత్సలలో ఖచ్చితత్వాన్ని, భద్రతను మెరుగుపరచడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. ఈ సదస్సులో, మలేషియాకు చెందిన ప్రఖ్యాత ఈ. ఎన్.టి స్కల్ బేస్ సర్జన్ డా. ప్రెపగేరన్ నారాయణన్, చెన్నై ఎంజీఎం హాస్పిటల్ ఈ. ఎన్. టి విభాగాధిపతి డా. సంజీవ్ మోహంతీ లాంటి నిపుణులు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.ఈ అంతర్జాతీయ 360లీ ఈ. ఎన్. టి స్కల్ బేస్ కాన్ఫరెన్స్‌లో ప్రత్యక్ష ప్యానెల్ చర్చలు, ప్రసంగాలు ,క్యాడావర్ ఆధారిత శిక్షణల ద్వారా హాజరైన వారికి ఒక ప్రాక్టికల్ ఇంటరాక్టివ్ లెర్నింగ్ అనుభవం లభిస్తుందని కాన్ఫరెన్స్ నిర్వహణాధ్యక్షుడు అపోలో హాస్పిటల్స్ ఈ. ఎన్. టి, స్కల్ బేస్ సర్జన్ డా.వేమూరు తేజస్వి తెలిపారు.ఈ సదస్సులో ,దేశీయ, అంతర్జాతీయంగా 250కి పైగా ఈ. ఎన్. టి నిపుణులు, ఫ్యాకల్టీ సభ్యులు,పీజీ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

## కోమాలో ఉండి రక్తం అందక బాధపడుతున్న వ్యక్తికి రక్తం అందించి కాపాడిన సామాజిక కార్యకర్త చేపూరి శంకర్

### ఇద్దరు పిల్లలను రెసిడెన్షియల్ స్కూల్‌లో చేర్పించిన శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ తాజాగా ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తం అందించి ప్రాణదాతగా నిలిచాడు. వారి పిల్లలకు మంచి స్కూల్‌లో ఉచిత విద్యాబోధనకు కృషి చేశాడు. ఉప్పల్‌కు చెందిన బీరం శశిధర్‌రెడ్డి ఉపాధి కోసం స్కూటీపై వెళ్తుండగా నార్లపల్లి వద్ద కారు ఢీకొట్టింది. దీంతో తీవ్రరక్త స్రావమైన శశిదర్‌రెడ్డి కోమాలోకి పోయి ప్రాణపాయ స్థితిలో ఆసుపత్రిలో చేర్పించారు. ఆపరేషన్ కోసం ఎ నెగెటివ్ రక్తం కావాల్సి ఉండగా శశిధర్‌రెడ్డి భార్య సుజాత రక్తం కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి ఎక్కడా దొరక్క పోవడంతో చివరగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్‌ను ఫోన్‌లో సంప్రదించి సమస్యను వివరించారు. స్పందించిన శంకర్ వారికి కావాల్సిన బ్లడ్‌ను అందజేసి ప్రాణపాయ స్థితిలో ఉన్న శశిదర్‌రెడ్డిని కాపాడాడు. చదువుకునే పిల్లలకు ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్నమంటు బాధితులు శంకర్‌కు చెప్పడంతో వారి పిల్లలను రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాల అంబర్‌పేటలో ఇద్దరు పిల్లలను అడ్మిషన్లు ఇప్పించి తన వంతు సహకారం అందజేశారు. సకలంలో స్పందించి రక్తం అందించి ప్రాణాలను కాపాడిన చేపూరి శంకర్‌కు శశిధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా చూపిన బాటలో నడుస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, ఆపదలో ఉన్న వారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించినపుడు వారు చేపిన ఆప్యాయత ఎంతో సంతోషాన్ని, మానసిక సంతృప్తిని అందిస్తుందని శంకర్ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కిట్లు పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్‌బీ ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మన్సురాబాద్ డివిజన్ పెద్ద చెరువు ప్రాంగణంలో జిహెచ్ఎంసి కార్మికులకు శనివారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ తో కలిసి ఆరోగ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. వాకర్స్ అవసరాల దృశ్య సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ డీఈ కనకయ్య, శానిటేషన్ డి ఈ నీలిమ, జవాన్ శ్రీనివాసరావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన కార్పొరేటర్ దర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనుల భాగంగా శనివారం జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి నారాయణపురి కాలనీలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించి పూర్తి అయినా స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను ప్రారంభించారు. మరియు పోతుగల్ స్వీట్ హౌస్ గ్లోబల్ హాస్పిటల్ నుంచి అంబేద్కర్ విగ్రహం – పోస్ట్ ఆఫీస్ వరకు రూ.64 లక్షల వ్యయంతో నిర్మించి పూర్తి అయినా సీసీ రోడ్డు మరియు బీటీ రోడ్డు పనులను కాలనీ సభ్యులతో కల్సి ప్రారంభించారు. నారాయణపురి కాలనీ, సాయిరాం కాలనీ, న్యూ శివపురి, లింగోజిగూడ ఓల్డ్ విలేజ్, ఇందిరానగర్, మణిపురి కాలనీ, మాస్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీ అభివృద్ధి మా లక్ష్యం. ప్రజల సహకారంతో మేము మరింత బలంగా ముందుకు సాగుతాం అని అన్నారు. ప్రజలు రోడ్ల పై చేత వేయకండి అని కాలనీ సభ్యులకు కార్పొరేటర్ విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, మహేశ్వరి, వసంత, రోహిత్ రెడ్డి , కరుణ్,విష్ణు, అమీర్,గౌస్, నరేష్,భాను ,కాలనీ సభ్యులు మహేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గుబ్బ శ్రీను, రాజేష్ గౌడ్, కప్పరి శ్రీను, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా : అనిల్ రెడ్డి

### అసోసియేషన్ కార్యాలయానికి రూ 50 వేలు అందజేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కాలనీలలో బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడంతో పాటు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ అసోసియేషన్ కార్యాలయ అభివృద్ధి కోసం రూ.50 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. డివిజన్ అభివృద్ధిలో తన వంతు పాత్ర కచ్చితంగా ఉంటుందని తెలియజేశారు.

# మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోండి

## అధికారులకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మోడల్ సుధానగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పనకు సత్వర చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదే శించారు. శనివారం మౌలాలి డివిజన్ బీఆ ర్ఎస్ నాయకుల సహకారంతో, ఆ కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాలనీవాసులు, ఎమ్మెల్యేను కలిసి త్రీఫేస్ విద్యుత్, డ్రైనేజీ, బోరు మరమ్మత్తు, వరద నీటి ముంపు సమస్య పరిష్కారానికి బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. దీనికి ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి, ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నేత అమీనుద్దీన్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్, కాశీనాథ్, కాలనీ వాసు లు మల్లికార్జున్, రజాక్, నీరజ్, నరేష్ కుమా ర్, శ్రీధర్, శీనయ్య, శివమూర్తి, సాంబశివ, రాం బాబు,కుమార్, బాల్కోటి, శ్రీనివాస్, సుమన్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ నగర్‌లో స్వల్ప ఉద్రిక్తత

## నాలాపై స్లాబ్ నిర్మాణ పనులపై స్థానికులు అభ్యంతరం

## 'ప్రజావాణి' లో అధికారుల దృష్టికి తీసుకుని వెళతా : మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ స్ట్రీట్ నెంబర్ 2 లో శనివారం స్వల్ప ఉద్రిక్తత ఏర్ప డింది. కాలనీలో ఉన్న ఓపెన్ నాలాపై పైకప్పు నిర్మాణం చేపడుతుం డటంతో తమ ఇళ్లలోకి నాలాలోని మురుగు నీరు చేరుతుందని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. సమాచారం అందుకున్న మల్కాజిగిరి డివిజన్ మాజీ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులకు మద్దతుగా కాంట్రాక్టర్, అధికారులను ఇదే సమస్యపై నిలదీశారు. ఫిర్యాదు అందుకున్న మల్కాజిగిరి పోలీసులు రంగ ప్రవేశం చేసి , అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని స్థానికు లకు నచ్చ చెప్పారు. ఈ సందర్భంగా జగధీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో తాను కార్పొరే టర్ గా ప్రాతినిధ్యం వహించిన సమయంలో ఈ నాల సమస్యపై స్పందించి,అందరి ఆమో దంతో స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకున్నానన్నారు. కానీ, తిరిగి కార్పొరేటర్ శ్రవణ్ వచ్చి, మళ్ళీ నూతనంగా 40 ఫీట్ల వెడల్పుతో పైకప్పు(స్లాబ్) నిర్మిస్తు న్నారని, దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగి కాలనీలోని స్ట్రీట్ నెంబర్ 1,2, 3 లలో ఉన్న ఇళ్లలోకి నాలాలోని మురుగు నీరు చేరి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవు తారని తెలిపారు. సుమారు 100 నుండి 150 ఇళ్ల వరకు నష్టం కలుగుతుందని దీనికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇక్కడ పని చేసిన మల్కాజిగిరి డీసి రాజు, కాలనీలో ఎటువంటి స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టవద్దని, కాలనీ వాసుల అభి ప్రాయం మేరకు పనులు చేపట్టాలని ఈఈ, డీఈలను ఆదేశించగా పనులు ఆగిపోయా యని తెలిపారు. కొత్తగా మల్కాజిగిరి డిసి జకియా సుల్తానా బాధ్యతలు స్వీకరించడం తో, సంబంధిత అధికారులు ఈ సమస్యను పెడచెవిన పెట్టి, కార్పొరేటర్ శ్రవణ్ ప్రాద్భలం తో మళ్ళీ ఎస్ పీనగర్



నాలా పై స్లాబ్ నిర్మి స్తుండటంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇదేమిటని స్థానికు లు అడిగితే, ఈ రోజు ఉదయం 11 గంటల కు జిహెచ్ఎంసి అధికారులు వచ్చి, సుమారు 20 మంది పోలీసులను పహార పెట్టారన్నా రు. ఇక్కడ అభివృద్ధి పనులు అడ్డుకుం టే, కేసులు బనాయిస్తామని కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసి, నాలాపై స్లాబ్ నిర్మాణ పనులు కొనసాగించడం శోచనీయ మన్నారు. ఈ నాలా సమస్యను తాను సోమ వారం రోజు జరగబోయే ప్రజావాణి కార్యక్ర మానికి కాలనీ వాసులతో తరలి వెళ్లి ఉప కమిషనర్ తో చర్చించి, ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుంటామని జగధీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కమల్,జాకబ్, విశ్వనాథం, బాబ న్న, శ్రీకాంత్, నీలం సతీష్,రాములు, విజయ్, జలాల్ బాయ్ ,రఘు ఇర్ఫాన్, జమాల్, మధు,స్వాతి, పుష్పమ్మ, అనిత, నరసమ్మ, ఏమీనా, లలిత, అను రాధ, పద్మ, బుజ్జి, రాణి, మానియమ్మ, స్వరూప, స్వప్న, మధు, ముంతాజ్,జయమ్మ, లేఖ, అనురాధ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం

## డాక్టర్ దాసి నాగరాజు

కొంపల్లి, మేజర్‌న్యూస్ః గత శాసనసభ ఎన్నికల ప్రచార సభల్లో ముఖ్యంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఎన్నికల ప్రచార సభలో బిసిల కోసం అనేక హామీలను ఇచ్చి ఒక్కటి కూడా చిత్తశుద్ధితో అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తుందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు ఆరోపించారు. శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలో ఉండగా కేంద్ర మంత్రులు బీసీ కులంలో ఆరుగురుకు మించి ఎప్పుడు లేరని.. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఉన్న కేంద్ర ప్రభుత్వంలో 27 మంది బిసిలు మంత్రులుగా ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా బీజేపీ అగ్ర నాయకులు తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే బీసీ ముఖ్యమంత్రిగా ఉంటారని ప్రకటించారని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం బీసీల కోసం అమలు చేస్తుందని అత్యధిక




నిధులు కేటాయించిందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీలకు సమున్నత స్థానాన్ని కల్పించిందని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ని ఇచ్చినట్టు ఇచ్చి అందులో 10 శాతం ముస్లింలకు ఇవ్వటం బీసీలకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. దీన్ని బీజేపీ పూర్తిగా ఖండిస్తుందని, గతంలో ఓసిగా ఉన్న ముస్లిమ్స్ ఇప్పుడు బీసీగా కాంగ్రెస్ హయాంలో చేరడమే కాకుండా న్యాయంగా బీసీలకు చెందాల్సిన రిజర్వేషన్లు కూడా కొల్లగొడుతున్నారని ఈ సందర్భంగా బీసీ ప్రజలు జాగరూకత ప్రదర్శించాలని, నిజంగా బీసీల కోసం పనిచేసే పార్టీకే మద్దతు తెలపాలని అన్నారు. ఈ నేపథ్యంలో బీసీల కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని బీసీ ప్రజలు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపి అన్ని ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని డాక్టర్ దాసి నాగరాజు పత్రికాముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్, ప్రగతినగర్ బీజేపీ అధ్యక్షులు భిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రవికుమార్ యాదవ్, వేణు, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం కొనసాగిన సెమినార్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :కాన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో రెండు పర్యాయాలు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులుగా సేవలందించిన బీబీ పాటిల్ అధ్యక్షతన, అధ్యక్షులు వెన్న ఈశ్వరప్ప ఆధ్వర్యంలో శనివారం సెమినార్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సెమినార్ లో ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం తరఫున ఉప కార్యదర్శి రేవణి జగదీష్ తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ నాయకులు శివశ్రీ సతీష్, బేడేకానీ హనుమంతు, సుభాష్ సర్కిల్ మిగతా నాయకుల తరఫున కేంద్రమంత్రికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ సహాయ మంత్రి, రాందాస్ బంధు అతవాలె ప్రస్తుత రాజ్యసభ సభ్యులు, తె.ఓ.సా.స. ముఖ్య సలహాదారు ఆర్. కృష్ణయ్య, తెలంగాణా పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, డీ.కే. అరుణ, నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అసిఫాబాద్ ఎంఎల్ఏ, హరీష్, కేంద్ర బీసీ కమీషన్ ఓబీసీలలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన తుది జాబితాలో ఉన్న 28 కులాల ప్రతినిథులు పాల్గొని, సెమినార్ ను దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్ర ్మం విజయవంతం అయిన సందర్భంగా ప్రగతిశీల వీరశైవ సేవా సమాజం కార్యవర్గం బద్రీనాథ్, విజయలింగం, రేవని జగదీష్ లద్దే నాగరాజు, నవీన్ రామోజీ, ఆకాంక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు, జహీరాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు బీబీ పాటిల్ ని కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మరణం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్ పరిధిలో గురువారం మధ్యాహ్నం సమయం లో గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు మధ్యాహ్నం 1 గంట సమయంలో, 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి రెడ్ రోజ్ హెూటల్, ఎర్రమంజిల్ సమీపంలో పడిపోయి ఉండటం గమనించిన పంజాగుట్ట పోలీసులు, ఆయనను వెంటనే గాంధీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స కల్పించారు. చికిత్స పొందుతూ ఆయన శనివారం ఉదయం 8 గంటల సమయంలో మృతి చెందారు.మృతుని కుటుంబ సభ్యుల కోసం దర్యాప్తు చేస్తున్నామని, ఎవరికైనా మృతుని కి చెందిన వివరాలు గుర్తుపట్ట గలిగినట్లయితే, వెంటనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో సర్టిఫికెట్ కోర్సులు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో స్పోకెన్ ఇంగ్లీష్ బేసిక్స్, సర్టిఫికెట్ కోర్సుల శిక్షణ నిర్వహిస్తున్నట్టు కాలేజీ ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాక్ ఫౌండేషన్ సహకారంతో ఇంగ్లీష్ విభాగం, కెరీర్ గైడ్ అండ్ సెల్, ఎస్ చేసి డిగ్రీ విద్యార్థులకు సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణపై సదస్సులో డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఏఐసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన న్యాయ సదస్సులో పీసీసీ లీగల్ సెల్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ పాల్గొన్నారు.ఈ విషయమై ఆమె శనివారం మాట్లాడుతూ సదస్సులో రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు,పరిష్కార మార్గాలపై ప్రధానంగా చర్చ జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు ప్రసంగించారన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం,మతం ,అధికార విభజన, న్యాయ స్వతంత్రత వంటి అంశాలపై చర్చ జరిగాయన్నారు.దేశ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన అవసరాన్ని ఈ సదస్సు నొక్కిచెప్పిందని డాక్టర్ కోట నీలిమ పేర్కొన్నారు.పార్టీ సదస్సులా కాకుండా,రాజ్యాంగ పరిరక్షణకు అవసరమైన చర్చలకు ఇది ఒక బహుముఖ వేదికగా నిలిచిందని వివరించారు.ఈ సమావేశంలో మాజీ న్యాయమూర్తులు, న్యాయవేత్తలు,సామాజిక వేత్తలు పాల్గొన్నారని వెల్లడించారు.

# బంజారా భవన్‌లో తెలంగాణ అర్చకుల నూతన కార్యవర్గ సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ బంజారా భవన్ లో తెలంగాణ అర్చకుల నూతన కార్యవర్గ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా అంకితభావంతో అటు పార్టీని ఇటు బంజారా నాయకుల సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వివరాలను, కట్టుబాట్లను మరువద్దంటూ జాతి కోసం, బంజారా కమ్యూనిటీ హాల్ సేవాలాల్ ఆలయ కమిటీ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం రామచంద్రనాయక్ ని అభినందిస్తూ గౌరవపదంగా బహుమతి బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాజీ మంత్రివర్యులు బంజారా గాంధీ రవీందర్ నాయక్, తెలంగాణ సంస్కృతిక సారథి గద్దర్ కూతురు వెన్నెల, లంబాడి పోరాట హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టి కమిషనర్ నెంబర్ బలరాం నాయక్, ఆల్ ఇండియా బంజారా సంగం జాతీయ అధ్యక్షులు జగన్ నాయక్, తెలంగాణ బంజారా అర్చకుల సంఘం గౌరవ అధ్యక్షులు బోజు మహారాజ్, నిత్య బాల బ్రహ్మచారి ములుగు పీఠాధిపతి కిషన్ మహారాజ్, దుర్గా దాస్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై బీజేపీ ఓబీసీ మోర్చా ధర్నా!



ముషీరాబాద్ ,మేజర్‌న్యూస్ : బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఆరోపిస్తూ కాంగ్రెస్‌ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఎంపీ జి.కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు తో పాటు బీజేపీ కార్పొరేటర్లు, కులసంఘాల నేతలు, జిల్లాల నుండి బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నాయి.ఎంపీ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని,రాష్ట్రాన్ని అధికసంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో తెలపాలని ప్రభుత్వాన్ని నిలదీసారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను ముఖ్యమంత్రులుగా, ఎంపీలుగా చేసిన చరిత్ర లేదని అన్నారు. 42శాతం బీసీలకు రిజర్వేషన్ల కు తాము అడ్డంకి కాదని, బీజేపీ నిందలు మోపవద్దని అన్నారు. సీఎం రేవంత్‌కు చిత్తశుద్ధిలేదని, మంత్రివర్గంలో ఎంతమంది బీసీలకు స్థానం కల్పించారో ఉదాహరణగా చెప్పవచ్చునని అన్నారు.తెలంగాణ ఏర్పడ్డాక ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలకు చేసిందేమి లేదన్నారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కిషన్‌రెడ్డి కోరారు., కేవలం బీజేపీ మాత్రమే బీసీ రాజ్యాన్ని తీసుకువస్తుందని ధీమా వ్యక్తం చేసారు కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ప్రజలు నమ్మడం లేదని రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని, తాము అధికారంలోకి వచ్చాకనే బీసీలకు మంచి జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా బీసీల రిజర్వేషన్ తగ్గించి ముస్లీంల రిజ్వేషన్ పెంచిందని ,కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీంలకు 10శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా42శాతం పూర్తిగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రాజకీయ రిజర్వేషన్లపై జరిగినంత చర్చ విద్యా ఉపాధి అవకాశాల్లో బీసీల రిజర్వేషన్లపై సాగటం లేదని, 42శాతం రిజర్వేషన్ల అమలు కావాలని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబపార్టీలనేనని ఆయన అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించలేదని, తమ ప్రభుత్వం వచ్చాక ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఈటెల అన్నారు.చిత్తశుద్ధి ఉంటే తమిళనాడులో అమలు చేసిన విధంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు.ఓట్లు ,సీట్లకోసమే కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ప్రజల కోసం కాదని ఈటెల ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల పేరుతో కాంగ్రెస్ పార్టీ పెద్ద డ్రామా చేస్తుందని విమర్శించారు.బీజేపీ పై బురద చల్లడం తగదని కాంగ్రెస్ పై ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు.ప్రకటించిన కార్పొరేషన్ల నామినేటె డ్ పోస్టుల్లో బీసీలకు 20శాతం కూడా కెటాయించలేదని అన్నారు.బీజేపీ పార్టీ బీసీలకు అనుకూలం అని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు రామచందర్‌రావు మాట్లాడుతూ బీసీ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వడం లేదని, అందుకే విద్యార్థులు తరచూ అనారోగ్యం పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చే సారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. మహేశ్వర్‌రెడ్డి, పాయల్ శంకర్, సూర్యనారాయణ, పూసరాజు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.చేనేత, కుమ్మరి, యాదవ, గౌడ కులసంఘాలు తమ చేతివృత్తులను ప్రదర్శించారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. శని వారం ఆయన డివిజన్ పరిధిలోని సత్య రాఘవేంద్ర కాలనీలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడు తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిఈ లౌక్య, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు బాబు, సంపత్ రావు, కిషోర్, కాలనీ వాసులు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ , హేమ, రాములు గౌడ్,కుమార్, మహేష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# పండుగలా రేషన్ కార్డుల పంపిణీ...!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అర్హులైన లబ్దిదారులందరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 15నియోజకవర్గాల్లో 55వేల రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆషాఢంలో బోనాల తరువాత శ్రావణంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగలా సాగుతుందన్నారు. ముషీరాబాద్‌నియోజకవర్గంలో ఆమోదించబడిన కొత్త రేషన్ కార్డులు2672.కొత్త లబ్దిదారుల సంఖ్య15648విచారణలో ఇంకా ఉన్న రేషన్ కార్డులు8636 సభ్యుల చేర్పులు మార్పుల రేషన్ దరఖాస్తుల సంఖ్య1375. ఈ 15రోజుల్లో ఇంకా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల జారీ పూర్తి అవుతుంది.ముషీరాబాద్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముషీరాబాద్‌లోని కాషిష్ ఫంక్షన్ హాల్లో జరిగింది. రవాణాశాఖ, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 14 కౌంటర్లలో రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన సుశీల బొకాడియా చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : జయేష్ గుప్తా



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2025, నగర సోషలైట్ సుశీల బొకాడియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని సుశీల బొకాడియా అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 10వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని నిర్వహకులు తెలిపారు.



# గుండె చికిత్సల్లో ఇసీజీ కీలకం,

## కిమ్స్ హాస్పిటల్‌లో అరిథ్మియా సింపోజియం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అరిథ్మియా రీసర్చ్ అండ్ ట్రైనింగ్ సొసైటీ (ఏ.ఆర్.టి.ఎస్) కిమ్స్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ సికింద్రాబాద్ లో అరిథ్మియా సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణాత్మక సదస్సులో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలనుండి వచ్చిన 400మంది కార్డియాలజిస్టులు, ఫిజిషియన్లు ఫెలోస్ పాల్గొన్నారు. దేశం నలు మూలల నుండి ప్రముఖ ఎలెక్ట్రోఫిజియాలజీ నిపుణులు ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించిన డా. బి. హైగ్రీవ్ రావు, చీఫ్ ఆఫ్ ఎలెక్ట్రోఫిజియాలజీ అండ్ పేసింగ్ డివిజన్, కిమ్స్ హాస్పిటల్స్ ఏ.ఆర్.టి.ఎస్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ"ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం, వివిధ రకాల హృదయ సంబంధిత రుగ్మతలపై క్లినికల్ నిర్ణయాలు తీసుకోవడంలో ఈసీజీ ప్రాధాన్యతను హైలైట్ చేయడమే. సరళమైన, తక్కువ ఖర్చుతో వచ్చే పరికరం. వైద్యులు, కార్డియాలజిస్టులు దీన్ని సరిగ్గా చదవడం నేర్చుకుని, రోగులకు తగిన చికిత్సా నిర్ణయాలు తీసుకోవడం ఎంతో అవసరం," అన్నారు. అలాగే హృదయ రిథమ్ సమస్యల చికిత్సలో ఎక్కువగా పరిశోధనలు అవసరమని ఆయన వివరించారు. హార్ట్ ఫెయిల్యూర్, ఆకస్మిక మరణాల నివారణ కోసం ఉపయోగించే ఖరీదైన టెక్నాలజీల వాడకం విషయంలో సరైన ఇసీజీ పఠనం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ సదస్సును ప్రారంభించిన కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ డా. భాస్కర్ రావు, మాట్లాడుతూ, "హార్ట్ రిథమ్ నిపుణుల చురుకైన భాగస్వామ్యం కారణంగా కార్డియాలజీ విభాగంలో రోగుల సంరక్షణ ప్రమాణాలు మరింత మెరుగయ్యాయి. ఇలాంటి సదస్సుల ద్వారా జాతీయ స్థాయి నిపుణుల నుండి గుణపాఠాలు నేర్చుకునే ఈ అవకాశాలను యువ వైద్యులు పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో కిమ్స్ హాస్పిటల్స్‌లోని అరిథ్మియా విభాగంలో డా. బి. హైగ్రీవ్ రావు ఆధ్వర్యంలో చేసిన పరిశోధన ఫలితంగా సింకోప్ (తాత్కాలికంగా జ్ఞానం కోల్పోవడం) వంటి సాధారణ సమస్యలకు తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన చికిత్సా విధానాలను అభివృద్ధి చేయగలిగామని డా. భాస్కర్ రావు పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా హృదయ సంబంధిత సమస్యలపై గాఢ అవగాహన ఏర్పడుతోందని, ఇసీజీని ఆధారంగా తీసుకుని చికిత్సల నాణ్యతను పెంచే దిశగా వైద్యులు ముందడుగు వేయగలిగారని నిర్వాహకులు తెలిపారు.

## సుందర్ గార్డెన్‌లో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా

- చేనేత వస్త్రాలు, హస్తకళలను ఆదరిద్దాం - కళాకారులకు చేయూతనిద్దాం
- మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃభారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హస్త కళలను ఆదరించడం ద్వారా వృత్తిదారులైన కళాకారుకు చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. మగువల అందానికి, పురుషుల హుందాతనానికి ప్రతీకగా నిలిచే చేనేత వస్త్రాలు, హస్త కళల పట్ల భారతీయులు ముఖ్యంగా తెలంగాణ ప్రాంత వాసులకు ఆసక్తి మెండుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. మణికొండ ఆంధ్రభ్యాంక్ దగ్గర షిరిడి సాయినగర్ సుందర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కు వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తుందని, ఎగ్జిబిషన్‌లో ఉన్న చేనేత వస్త్రాలు, హస్త కళల పట్ల కాలనీల వాసులు మక్కువ చూపుతున్నారని వారు తెలిపారు. వినియోగదారులతో మేళా సందడిగా మారిందన్నారు. మేళాలో చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళాలో మంగళగిరి,ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీమెటీరియల్, వన్ గ్రామ్‌గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు.

## భారతదేశంలో విజయవంతంగా ముగిసిన తొలి 12 రోజుల డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రాం



హైదరాబాద్, మేజర్ న్యూస్: డ్రేపర్ స్టార్టప్ హౌస్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన భారతదేశంలోని తొలి డ్రేపర్ ఫౌండర్స్ ప్రోగ్రామ్ శుక్రవారం రాత్రి డెమో డే తో ముగిసింది. 12 రోజుల నివాస ప్రాతిపదిక యాక్సిలిరేటర్ ప్రోగ్రామ్ ముగింపులో దేశవ్యాప్తంగా ఉన్న 14 స్టార్టప్‌లకు చెందిన 16 వ్యవస్థాపకులు తమ స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది డ్రేపర్ హీరోస్ ప్రకటించడమే ఫిన్స్టోన్ ఏఐ(కృత్రిమ మేధా ) వ్యవస్థాపకుడు, ఐఐటి -హైదరాబాద్ విద్యార్థి రుషికేశ్ చవాన్ మరియు బెంగళూరుకు చెందిన జాల్ట్స్ వ్యవస్థాపకుడు శుభం శర్మ వీరిద్దరూ అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో ఉన్న డ్రేపర్ యూనివర్సిటీలో జరిగే ఒక్క నెల హీరో ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోసం ప్రతి ఒక్కరూ యూఎస్డీ 15,000 స్కాలర్‌షిప్ అందుకున్నారు. ఫిన్స్టోన్ ఏఐ అనేది మార్కెట్లను ఓవర్‌పర్ఫార్మ్ చేసే సామర్థ్యం గల ఏఐ-ఆధారిత ఆటోనమస్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్. జాల్ట్స్ అనేది బ్లాక్‌చైన్ ఆధారిత ఫిన్‌టెక్ స్టార్టప్ (ఆర్థిక పరమైన అంకురసంస్థ) , ఇది ప్రభుత్వాలు మరియు ఆర్థిక సంస్థల కోసం తదుపరి తరం ఆర్థిక ఉత్పత్తులను అభివృద్ధి చేస్తోంది. బహుమతులు మురళీ బుక్కపట్నం (చైర్, టై గ్లోబల్ బోర్డు), రత్నాకర్, విక్రాంత్ వర్ష్నీ, అనీష్ ఆంథనీ తదితరులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా మురళీ బుక్కపట్నం మాట్లాడుతూ, "డ్రేపర్ స్టార్టప్ హౌస్ అసాధారణమైన ప్రతిభను కనుగొంది. ప్రతి ఫౌండర్ ఒక గొప్ప భవిష్యత్తు అంచున నిలిచున్నాడు" అని ప్రశంసించారు. అలాగే సలాహ్ షాట్స్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు, డ్రేపర్ స్టార్టప్ హౌస్ ఇండియా నిర్వహించిన ఈ 12-రోజుల ప్రోగ్రామ్‌కి ముఖ్య ఉద్దేశం ు దేశంలోని ప్రారంభ దశలో ఉన్న బూట్‌స్ట్రాప్ స్టార్టప్ వ్యవస్థాపకులను(సవంత డబ్బులతో ప్రారంభించిన నవజాత సంస్థలు) ఒక ఉత్కృష్టమైన స్టార్టప్ అనుభవం కలిగించేలా చేయడం. ఇందులో కో-లివింగ్ మరియు కో-వర్కింగ్, గ్లోబల్ మెంటార్‌షిప్, ఇన్వెస్టర్ యాక్సెస్, పిచ్ శిక్షణ, మరియు ఫండింగ్ సిద్ధత లాంటి అంశాలు ఉంటాయి.డ్రేపర్ స్టార్టప్ హౌస్ యొక్క కో-వర్కింగ్ ం కో-లివింగ్ మోడల్ ఒక వినూత్నమైన స్టార్టప్ వాతావరణాన్ని అందిస్తూ ధైర్యమైన స్టార్టప్‌లను ప్రోత్సహించే విశిష్ట వేదికగా నిలుస్తోంది.

## జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి ఎంపికవ్వడం పట్ల టీఎన్టీయూసి శుభాకాంక్షలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రకటించిన జ్యూరీ లొ జాతీయ ఉత్తమ తెలుగు చిత్రం గా భగవంత్ కేసరి ఎంపికవ్వడం పట్ల హీరో నందమూరి బాలకృష్ణ కి రాష్ట్ర టీఎన్టీయూసి ఆధ్వర్యం లో శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్టీయూసి ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బత్తిన నర్సింహులు, టీఎన్టీయూసి అధ్యక్షులు బోస్, వైస్ ప్రెసిడెంట్ ఏబీఆర్ మోహన్ రావు, రత్నాకర్ రావు, జగదీష్, మన్ రామ్ సింగ్, టిఎన్టీయూసి కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని మాట్లాడుతూ బాలకృష్ణ కి శుభాకాంక్షలు తెలిపారు.

# జేఎన్టీయూ నూతన

## వైస్ ప్రిన్సిపాల్ రఘురాంకు శుభాకాంక్షలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కు చెందిన ఇంజనీరింగ్ కాలేజ్ కి వైస్ ప్రిన్సిపాల్ గా నియమితులైన రఘురాం కు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్టినేడి వెంకట రామారావు, ఎర్ర యాకన్న లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వైఖరిపై రామన్ గౌడ్ నిరసన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : , పైపులైను పనులు ముగించిన జలమండలి అధికారులు మిగిలిన పైపులను తొలగించకపోవడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ పైపులతో జలమండలి కార్యాలయం ఎదుట వినూత్న నిరసన తెలిపారు. శనివారం తానే స్వయంగా హిమాయత్ నగర్ డివిజన్లోని రాజ్ మహల్ లా బస్తీలో మిగిలిన పైపులను ఆటో సహాయంతో ఆఫీసుకు తరలించి ప్రధాన గేటు వద్ద వాటిని దించి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎన్ని మార్లు పైపులను తొలగించమని జలమండలి అధికారులకు తెలిపిన పెడచెవిన పెట్టడంతో తాను ఈ నిరసనకు పూనుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. ఆ పైపులను వేరొక చోట ఉపయోగించే వీలున్న అధికారులు నిర్లక్ష్యంగా అక్కడ వదిలేయడంతో ప్రభుత్వ సొమ్ము వృధాగా మిగిలిపోవడం ఇష్టం లేక తానే స్వయంగా ఈ పనికి పూనుకున్నాను అని వివరించారు. అధికారులు ప్రభుత్వ సొమ్మును బాధ్యతగా ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఉపయోగించాలని ఆయన కోరారు. స్థానిక కార్పొరేటర్ జలమండలి అధికారులకు ఎన్ని మర్లు చెప్పిన పెడుతుండడంతో తాము ఈ నిరసన చేపట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జైస్వాల్ ,సందీప్, శేఖర్, హితేష్, జై కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలనగర్ రాడి క్లిప్ స్కూల్‌లో అకాడమిక్ ఇయర్ ఎన్నికలు

## హెడ్ బాయ్‌గా రాఫెల్ రిత్విక్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ రాడి క్లిప్ స్కూల్ లో ఈ సంవత్సరం అకాడమిక్ ఇయర్ హెడ్ బాయ్ కోసం పాఠశాలలో జరిగినఎన్నికల్లో ఆ స్కూల్ లో పదవతరగతి చదువుతున్న రాఫెల్ రిత్విక్ స్కూల్ హెడ్ బాయ్ గా అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పొలిటికల్ అనలిస్ట్ రేఖా రావు, ఆర్మీ మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాసరావు సమక్షంలో పదవీ స్వీకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ బాయ్ రాఫెల్ రిత్విక్ తోటి స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఇదే స్కూల్ లో నర్సరీ నుండి చదువుతున్నాను. ఈ స్కూల్ పరిస్థితుల పట్ల పూర్తి అవగాహనతో మీకు నేను మాట ఇస్తున్నాను. మీకు అకాడమిక్, స్పోర్ట్స్,కల్చరల్, స్కూల్ సౌకర్యాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా, ఏమన్నా కొత్తగా చేయాలన్నా ఆ విషయాలను నా దృష్టికి తీసుకువస్తే నాకు స్కూల్ లో ఉన్న టీచర్స్ అడ్మిన్ సిబ్బందితో మంచి సంబంధాలు ఉండడం వలన నా దృష్టికి వచ్చిన మీ ఏ సమస్యను అయినా పరిష్కరించగలను అని మాటిస్తున్నానన్నారు. ఈ పదవీ స్వీకరణ మహోత్సవానికి ప్రిన్సిపాల్ మాధవి, స్కూల్ సిబ్బంది పాల్గొని ఎన్నికయిన హెడ్ బాయ్ రాఫెల్, హెడ్ గర్ల్ మోనిష, హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్స్ లను అభినందించారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క

## మొక్క నాటి తల్లి రుణం తీర్చుకున్న చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ పర్యావరణ పరిరక్షణ విభాగం నిర్ణయం మేరకు భారతీయ జనతా పార్టీ నేతలు అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు ఎత్తరి రమేష్ నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ విభాగం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కార్యదర్శి చెన్నమనేని స్రవంతి లు పాల్గొని తమ తమ మొక్కలు నాటారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కేశవరావు, మణిభూషణ్, రామ్ రెడ్డి, నర్సింగరావు, విష్ణువర్ధన్ రెడ్డి, సురేష్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**-కూకట్ పల్లిలో పిల్లలకు ఉచిత దంత వైద్య శిబిరం -ప్రత్యేక అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ హిమాయత్ నగర్ శాఖ అధ్యక్షుడు మధు ప్రవీణ్‌కుమార్**




కూకట్‌పల్లి మేజర్ న్యూస్ : : పిల్లల దంత సంరక్షణకు ప్రాధాన్యమిస్తూ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హిమాయత్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం కూకట్‌పల్లిలోని బిజీ బీస్ ప్లే స్కూల్‌లో మెగా ఉచిత దంత వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో పాటు యాజమాన్యం, సిబ్బందికి కూడా ఉచితంగా దంత పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఆరేళ్ల లోపు చిన్నారుల కోసం ప్రత్యేక పరీక్షా విభాగం ఏర్పాటు చేశారు. దంత నిపుణులు పిల్లల దంతాలను పరీక్షించి తగిన సూచనలు అందించడంతో పాటు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. టూత్‌పేస్ట్‌లు, బ్రష్‌లు, ఆట వస్తువులు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఈశాన్వి డెంటల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. డాక్టర్ రితేష్, డాక్టర్ జ్యోష్న, డాక్టర్ స్రవంతి బృందం సేవలందించారు. పిల్లలలో ఉన్న దంత సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించారు. తల్లిదండ్రులకు దంత ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ అధ్యక్షుడు మధు ప్రవీణ్‌కుమార్‌కి యాజమాన్యం, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన ను ప్రశంసించారు.

## హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డుమీద అపస్మారక స్థితిలో పడిఉన్న ఓ 50ఏళ్ళ గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని 50ఏళ్ళ వయస్సుగల వ్యక్తి అపస్మారక పరిస్థితిలో రోడ్డు ప్రక్కన పడి ఉన్న వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ గత నెల 31వ తేదిన మృతి చెందినట్లు హబీబ్‌నగర్ పోలీసులు తెలిపారు. మృతుడు గత నెల 25వ తేదిన రాత్రి 11.34 గంటల సమయంలో పటేల్ డైరీ ఫామ్‌వద్దగల రోడ్డు ప్రక్కన అపస్మారక పరిస్థితిలో పడి ఉండగా, పెట్రోలింగ్‌లోనున్న తమ పోలీసులకు గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రక్కన పడి ఉండడంతో, అతన్ని వెంటనే వైద్యంకోసం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ గత నెల 31వ తేదిన ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు హిందూ మతానికి చెందిన బిక్షగాడుగా ఉన్నాడని, గుండ్రటి ముఖం,ఛామన ఛాయ కలిగి ఉంటాడని,గ్రీన్ చెక్స్ షర్ట్,బ్లూ కలర్ జీన ప్యాయింట్ ధరించినట్లు, ఏత్తు 5 అంగుళాలు ఉంటాడని,మృతుడికి సంబంధించిన కుటుంబీకులుగాని,బంధువులు ఏవరైనా ఉంటే,నేరుగా తమ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని హబీబ్‌నగర్ పోలీసులు కోరారు.

# ప్రాథమిక వైద్య సేవల పునరుద్ధరణకు సహకారం అందిస్తాం : ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రాథమిక వైద్య సేవల పునరుద్ధరణకు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్సి) అభివృద్ధి కోసం నేడు వైద్యాధికారి డా. నవనీత, ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్, ఏఎన్ఎం సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మౌలిక వసతుల మరమ్మతులు, ఆధునీకరణ అవసరాలను ఆమె ఎమ్మెల్యే వివేకానందకు వివరించారు. గతంలో పానీం, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ఇతర వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే తన స్వంత నిధులతో సహాయపడ్డారని ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అవి పాక్షికంగా ధ్వంసమై మరమ్మతులకు అవసరం ఏర్పడిందని తెలిపారు. విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన ఎమ్మెల్యే ప్రజారోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, అవసరమైన మౌలిక వసతుల పునరుద్ధరణకు తగిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో



ఆసుపత్రి సేవలు మరింత మెరుగవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు

# హబీబ్‌నగర్ పోలీసులకు దొరికిన తప్పిపోయిన బాలుడు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హబీబ్‌నగర్ పోలీసులకు ఆగాపురా ఫంక్షన్ హాల్‌వద్ద ఓ రెండునుంచి మూడేళ్ళ లోపు వయస్సుగల తప్పిపోయిన బాలుడు లభించాడు. ఈ బాలుడు హిందూ మతానికి చెందినాడని,ఇతని పేరు చిన్ను అని,తెల్లని చొక్కా,నల్లని చెడ్డి ధరించి,మెడలో సిల్వర్ లాకెట్ ధరించినాడని పోలీసులు తెలిపారు. ఈ బాలుడు ఏత్తు మూడు అంగుళాలవరకు ఉంటాడని, ఛామన ఛాయ,గుండ్రటి ముఖం కలిగి ఉన్నాడని,ఈ బాలుడికి సంబంధించిన కుటుంబీకులు,బంధువులుగాని,ఈ బాలుడికి గుర్తు పట్టి,వారి కుటుంబీకుల ఆచూకి తెలిస్తే,తగిన సమాచారాన్ని బాలుడి తల్లిదండ్రులకు చేరదీయాలన్నారు. బాలుడిని గుర్తు పట్టిన వారు ఏవరైనా ఉంటే,నేరుగా తమ పోలీస్ స్టేషన్‌కువచ్చి,బాలుడిని తీసుకెళ్ళాలని హబీబ్‌నగర్ పోలీసులు కోరారు.

## బేషరతుగా క్షమాపణ చెప్పాలి : దివ్యాంగుల కాలనీ ముస్లిం ఈద్గా కమిటి అధ్యక్షులు యూసుప్ ఖాద్రి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తనపై అసత్య ఆరోపణలు చేసిన ఈద్గాకు సంబంధంలేని కమిటి సభ్యులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని దివ్యాంగుల కాలనీ ముస్లిం ఈద్గా కమిటి అధ్యక్షులు యూసుప్ ఖాద్రి డిమాండ్ చేశారు. ఈద్గా కమిటి అధ్యక్షులుగా యూసుప్ ఖాద్రిని తొలగిస్తున్నామని కొందరు చేసిన ప్రకటనను పురాణ, నయా ఈద్గా కమిటి శారేమియా, ఇంచార్జి షేక్ అహ్మద్‌లతో పాటు పలువురు కమిటి సభుల తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈద్గాకు సంబంధం లేని వ్యక్తులు తనపై లేనిపోని ఆరోపణలు చేసే హక్కు లేదన్నారు. తనపై తప్పుడు వ్యాఖ్యలు చేయడంపై అయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దివ్యాంగుల కాలనీలోని ఈద్గాకు 2010 నుంచి దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నానని, నేటి వరకు తానే అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని తెలిపారు. కొందరు కావాలనే తమ కమిటికి సంబంధం లేని వ్యక్తులు వచ్చి కొత్త డ్రామా ఆడుతుఉన్నారని వారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఉద్దేశ్యపూర్వకంగా కొంతమంది వ్యక్తులు ముస్లిం కమిటిల మధ్య విబేధాలు సృష్టించుందుకు అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కోన్నారు. తప్పుడు సమాచారాన్ని ముస్లింలు నమ్మవద్దన్నారు. ఈకార్యక్రమంలో అక్తర్ షరీప్ మహ్మద్ , ఖాద్రి రియాజ్ ఖాన్, పఠాన్, పయాజ్‌ఖాన్, ముక్తాద్ , మోసిప్, ఇబ్రహీంఈం, అక్బర్ ఆలీ తదితరులు పాల్గోన్నారు.

### జయంతి...



పింగళి వెంకయ్య జాతీయ పతాకం రూపశిల్పి 148 జయంతి కార్యక్రమం త్యాగరాయ గాన సభలో జరిగింది పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ రిటైర్డ్ ఐ ఏ ఎస్ కేవీ రమణా చారి రామ రాజు పాల్గొన్నారు.వంశీ సంస్థ ఈ వేడుకను నిర్వహించింది.దేశ భక్తి గీతాలను గాయనీ గాయకులు ఆలాపించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# పింఛన్‌దారులను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



–ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 2) ః రాష్ట్రంలోని పింఛన్‌దారులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ దివ్యాంగుల మహా గర్జనకు సంబంధించిన సన్నాహక సదస్సుకు మద్దతుగా ఎమ్మార్పీస్, తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల వెంకటేశ్వర గార్డెన్‌లో చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాల వికలాంగుల చేయూత ఫింఛన్‌దారుల మహాగర్జన సన్నాహక సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక ఫించన్ రూ.4వేలు, దివ్యాంగుల ఫించన్ రూ.6వేలు, తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ.15వేల ఫించన్‌ను మంజూరు చేసి హామీ ఇచ్చిన రోజు నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15వేల పింఛన్ ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నెలకు రూ.15వేలు ఇస్తున్నారని, మన రాష్ట్రంలో ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. పింఛన్ ఇవ్వకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని మండిపడ్డారు.

# 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు : బిజెపి

- బీసీ ధర్నాకు తరలిన బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నాయకులు
- బడంగ్ పేట్ బిజెపి అధ్యక్షుడు రామిడి వీర కర్ణ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 02): కామారెడ్డి డిక్లరేషన్ లో ముఖ్యమంత్రి చెప్పినట్టు, 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమం ఆగదని తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు జరిగే బీసీలకు న్యాయం జరగాలని ధర్నాకు తరలి వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం కేటాయిస్తూ చట్టం తీసుకురావడం జరిగిందిని పేర్కొన్నారు. కానీ 42 శాతం బీసీలకు కేటాయించిన దానిలో 10 శాతం ముస్లింలకు కేటాయించడం, బీసీలను మోసం చేసినట్లే అని దీనిని, ఖండిస్తూ ఏదైతే కామారెడ్డి డిక్లరేషన్లు పార్టీ చెప్పినట్టు 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు అని ఈ సందర్భంగా రామిడి వీర కర్ణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీర కర్ణ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రికి భారత రాజ్యాంగం గురించి తెలియదని, కానీ 42 బీసీ శాతం ఏ విధంగా కేటాయిస్తారో చెప్పాలని భారత రాజ్యాంగం ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించకూడదు అని తెలియదా అని ప్రశ్నించారు...? ఈ 42శాతం అనేది బీసీలను మభ్య పెట్టడానికి తప్ప దీని వల్ల బీసీలకు జరిగే న్యాయం ఏమైనా ఉందా అని అడిగారు. నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే తెలంగాణ క్యాబినెట్లో బీసీ మంత్రులు ఎంతమంది..? అమలు కానీ హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను నిలదీస్తున్నారు. అని బీసీ 42 శాతం రిజర్వేషన్ ముందేసుకుని ఇది బీసీ నాయకులతో మీరు ఆడుతున్న ఆటలు కావా అని అడిగారు. రోజురోజుకు భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీని బదిలాం చేసే కార్యక్రమం తప్ప మీరు ఇంకా ఏమీ చేయలేరు. ప్రజలు అన్ని



గమనిస్తూనే ఉన్నారు. రాబోయే రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో గాని మున్సిపల్ ఎన్నికల్లో గాని భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద గౌరవం ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ముస్లింల 10 శాతం తీసివేయాలని కోరుకుంటూ బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ప్రధాన కార్యదర్శి దడిగా శంకర్, కోశాధికారి జనార్దన్ రెడ్డి, నరేష్, బీసీ నాయకులు కుమారస్వామి చారి,బీసీ నాయకుల కాటి కుమార్, జీవి కోటేష్, కందిగంటి సాయి, ఆర్ల శ్రీహరి, ఆంజనేయులు, గణేష్, కురుమ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికి చదువుతో పాటు సంస్కారం ముఖ్యం

- అవురుపల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌లో ముగిసిన సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం
- జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు పాదపూజ చేసిన విద్యార్థులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): పాశ్చాత్య పోకడలు మితిమీరుతున్న వర్తమాన సమాజంలో విద్యార్థులందరికి చదువుతో పాటు సంస్కారం నేర్పించడం ఎంతో ముఖ్యమని మాడ్గుల మండల విద్యాధికారి సర్దార్ నాయక్, వందేమాతర ఫౌండేషన్ ప్రతినిధులు మాధ వరెడ్డి, నర్సిరెడ్డిలు అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యానేర్పిన గురువులతో పాటు దేశం పట్ల విద్యార్థుల్లో భ క్తి భా వా ల న ు పెంపొందించ డానికి ఆచార్య రమేష గురూజీ ఆధ్వర్యంలో అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం అభినంధనీయమని వారు పేర్కొన్నారు. అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 5రోజులుగా నిర్వ హించిన సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం శనివారం ముగిసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో మారవ అభ్యుధయ అధ్యయన సంస్థ, సహజ ఆనంద యోగాల సహకారంతో ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు భట్టు నర్సిరెడ్డి, ఎడ్మ మాధవరెడ్డి, అనంత్‌రెడ్డి, జిహెచ్‌ఎంలు శంకర్, రవీందర్, పర్వతాలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులంతా తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు అత్యంత భక్తిశ్రద్ధలతో పాదపూజ చేసి ప్రేమను చాటుకున్నారు.అంతకుముందు పాఠశాల విద్యార్తులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఇఓ సర్ధార్‌నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు, వ్యక్తిత్వ వికాసం గురించి కేవలం ఉపాధ్యాయులపైనే వదిలిపెట్టకుండ ఇంటివద్ద తమ పిల్లలు చేస్తున్న కార్యక్రమాలు, నడవడిక పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు ఎలాంటి చెడు అలవాట్లకు దగ్గర కాకుండ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ పాఠశాలలో సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం ఏర్పాటుచేసిన ఆచార్య రమేష్ గురూజీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కరుణ, అలివేలు, సౌజన్య, హేమలత, నాగార్జున, సుధాకర్, ప్రవీణ్, శ్రీధర్, ప్రసాద్, అఖ్మల్, మల్లేష్, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## ఎయిర్‌టెల్‌కు నెక్స్ట్రా గ్రీన్ ఎనర్జీ వనరుల విస్తరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎయిర్‌టెల్‌కు చెందిన నెక్స్ట్రా ఎంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ తమ భాగస్వామ్యాన్ని ఇంటర్–స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ అనుసంధానించబడిన ప్లాంట్ల ద్వారా125.65 మెగావాట్ సౌర–పవన హైబ్రిడ్ శక్తిని అందించే కొత్త పవర్–వీలింగ్ ఒప్పందంతో మరింత బలోపేతం చేసుకున్నాయి. దీంతో, ఈ రెండు సంస్థల మధ్య మొత్తం పునరుత్పాదక ఇంధన భాగస్వామ్యం 200 మెగావాట్ మించి చేరుకుంది. ఇది మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని గరిష్టంగా వినియోగించడంలో, లోతైన డీకార్బనైజేషన్‌ను సాధించడంలో కార్యాచరణ శ్రేష్ఠతను మెరుగుపరిచే దిశగా దోహదం చేస్తుంది ు స్థిరమైన డేటా సెంటర్ పరిష్కారాల్లో భారతదేశంలో నెక్స్ట్రా యొక్క నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఎయిర్‌టెల్‌కు చెందిన నెక్స్ట్రా సీఈఓ ఆశిష్ అరోరా మాట్లాడుతూ:"సుస్థిరత అనేది కేవలం ఒక నిబద్ధత మాత్రమే కాదు ు ఇది మా బాధ్యత మరియు నాయకత్వాన్ని ప్రదర్శించుకునే అవకాశంగా మేము చూస్తున్నాము. ఎంపిన్ తో మా భాగస్వామ్యం ద్వారా 200 మెగావాట్‌కు పైగా పునరుత్పాదక శక్తిని మా డిజిటల్ మౌలిక సదుపాయాలకు వినియోగించడం ద్వారా మేము పరిశ్రమలో కొత్త ప్రమాణాలను స్థాపిస్తున్నాము. ఈ విజయం, ఐఎస్టీఎస్ ఆధారిత శుభ్రమైన శక్తిని ఉపయోగించి మా సదుపాయాలకు స్థిరమైన శక్తిని అందించడం, విశ్వసనీయతను పెంపొందించడం కొలిచే లాంటి వాతావరణ ప్రభావాన్ని కలిగించడం విషయంలో మా నాయకత్వాన్ని హైలైట్ చేస్తుంది. మేము ఆవిష్కరణకు నాంది ఇవ్వడానికీ, చర్యకు ప్రేరణ కలిగించడానికీ కట్టుబడి ఉన్నాము ు తద్వారా మా కార్యకలాపాలు భారత్ డిజిటల్ అభివృద్ధికి తోడ్పడడమే కాకుండా, భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని రక్షించేలా కృషి చేస్తాయి. ఎంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ వ్యవస్థాపకుడు, ఎండీ , సీఐఓ పినాకి భట్టాచార్య చెప్పారు. ఈ భాగస్వామ్యం ద్వారా, పాన్–ఇండియా ఉనికిని తోడుగా తీసుకుని అంతర్–రాష్ట్ర మరియు రాష్ట్రస్థాయి పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను సమర్థవంతంగా సమన్వయం చేయగలిగే సామర్థ్యాన్ని మేము నిరూపించాము. దాదాపు 100% ఎనర్జీ ట్రాన్సిషన్‌ను ఏ కస్టమర్‌కైనా సాధించగలమన్నది ఈ భాగస్వామ్యం ద్వారా స్పష్టమవుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ రంగంలో నాయకత్వం వహిస్తున్న ఎయిర్‌టెల్ యొక్క, సుస్థిరత పట్ల మా దృష్టిని పంచుకుంటోంది. ఈ కలయిక ద్వారా డేటా సెంటర్లను పచ్చదనం వైపు తీసుకెళ్లడం మా కోసం గర్వకారణం.

# ఎమ్మెల్యేల అనర్హత మీద మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదు

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 02): ఎమ్మెల్యే అనర్హతపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం ఓ ప్రకటనలో తెలుపుతూ పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకపోయింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఉండగా టీఆర్ఎస్ అధినేత ఒటెందు పోకడలని నచ్చని టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఎమన్నాడో గుర్తు చేసుకోవలన్నారు. రాజశేఖర్‌రెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లు కొంటున్నాడని, తాను అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం,కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండే కాకుండా సిద్ధాంతాలకు మారు పేరుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేను వదల్లేదని ఆరోపించారు.2014 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మండలిలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేసింది బీఆర్ఎస్ కాదా అని ఆయన ప్రశ్నించారు. నాడు ఇంత అప్రజాస్వామ్యంగా వ్యవహరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నికలకు సిద్ధం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పాండురంగారెడ్డి విమర్శించారు.

# రైతులకు అందుబాటులో యూరియా

సహకార సంఘం, రైతు ఆగ్రో,ఫర్టిలైజర్స్‌లలో 70 మెట్రిక్ టన్నుల నిల్వ



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు02): మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు ఆగ్రో సేవా కేంద్రం, ప్రైవేట్ ఫర్టిలైజర్స్ దుఖానాలలో యూరియూ నిల్వలను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌కు సరిపడా యూరియా ప్రస్తుత 70 మెట్రిక్ టన్నులు నిల్వ ఉందని, ఈ రోజు మరో 20 టన్నుల మెట్రిక్ టన్నులు సరఫరా కానుందని ఏవో తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులను కొసాగించాకోవానలి సూచించారు.